RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 326 శనివారం 27 - 06 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## మావోయిస్టుల ఆరోపణలపై మంత్రి సీతక్క స్పందన



- మావోల ఆరోపణలను తీవ్రంగా ఖండించిన మంత్రి
- జీవో 49ను తాను మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నానని స్పష్టం
- ఆదివాసుల జోలికి వెళ్లొద్దని అటవీ అధికారులకు ఆదేశాలిచ్చామన్న సీతక్క

హైదరాబాద్ : ఆదివాసీల హక్కుల విషయంలో మావోయిస్టులు చేసిన ఆరోపణలపై తెలంగాణ మంత్రి సీతక్క స్పందించారు. తన మూలాలను తాను ఎన్నడూ మరచిపోలేదని, ఆదివాసీల పక్షాన నిలబడతానని ఆమె స్పష్టం చేశారు. ములుగులో విలేకరులతో మాట్లాడిన ఆమె, మావోయిస్టులు తనపై చేసిన విమర్శలను ఖండించారు. ఎవరైనా సరే వాస్తవాలు మాట్లాడాలని మావోయిస్టులకు పరోక్షంగా హితవు పలికారు. వివాదాస్పదంగా మారిన జీవో నంబర్ 49ను తాను వ్యతిరేకించిన విషయాన్ని మంత్రి సీతక్క గుర్తుచేశారు. "ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే జీవో 49ను నేను .

మిగతా..2లో

## ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజులపై
# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..!

- తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.
- రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల నిర్ణయంపై హేతుబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది.
- ఫీజుల నిర్ణయానికి వీటినే ప్రాతిపదిక తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.
- విద్యా ప్రమాణాలను మదింపు చేసి ఫీజులపై నిర్ణయం తీసుకునేందుకు ఒక కమిటీని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.



తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలల ఫీజుల నిర్ణయంపై ప్రభుత్వం హేతుబద్ధమైన నిర్ణయం తీసుకునే యోచనలో ఉన్నారు. కృత్రిమ మేధ (ఏఐ) వంటి కోర్సులు సాంకేతిక రంగంపై బలమైన ప్రభావం చూపుతున్న నేపథ్యంలో తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల నిర్ణయంపై హేతుబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఆయా కళాశాలల్లో బోధన సిబ్బంది, బోధన స్థాయి, కళాశాలల్లో ల్యాబ్‌లు, భవనాలు, ఇతర వసతులు.. ఇలా ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తదనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలనే భావనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. కృత్రిమ మేధ (ఏఐ) వంటి కోర్సులు సాంకేతిక రంగంపై బలమైన ప్రభావం చూపుతున్న నేపథ్యంలో తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. మారుతున్న మార్కెట్ అవసరాలకు తగినట్లు

## హైదరాబాద్‌లో మరో ఫ్లైఓవర్.. ప్రారంభానికి ముందే కేటీఆర్ ఆసక్తికర ట్వీట్



- శనివారం గచ్చిబౌలి-కొండాపూర్ ఫ్లైఓవర్ ప్రారంభం
- ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఫ్లైఓవర్‌కు కాంగ్రెస్ నేత పీజేఆర్ పేరు ఖరారు
- ఇది తమ ప్రభుత్వ ఘనతేనన్న మాజీ మంత్రి కేటీఆర్
- ఎస్ఆర్డీపీ కింద 36 ఫ్లైఓవర్లు మేమే కట్టామన్న కేటీఆర్
- మిగిలినవి పూర్తి చేయాలంటూ కాంగ్రెస్‌పై సెటైర్లు

హైదరాబాద్ నగరవాసులకు, ముఖ్యంగా ఐటీ కారిడార్‌లో ప్రయాణించే వారికి ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం కలిగించేందుకు మరో కీలక ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. గచ్చిబౌలి నుంచి కొండాపూర్ వరకు నిర్మించిన ఈ మల్టీ లెవెల్ ఫ్లైఓవర్‌ను శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అయితే ఈ ప్రారంభోత్సవానికి ఒక రోజు ముందు, ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఫ్లైఓవర్ నిర్మాణం క్రెడిట్ తమ ప్రభుత్వానిదేనని స్పష్టం చేస్తూనే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

మిగతా..2లో

## పేద విద్యార్థులకు భోజనం పెట్టకుండా
# గోస పెడుతున్న రేవంత్ సర్కార్..

**భావి తెలంగాణ భవిష్యత్తును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బలిపెడుతున్నది.**

- ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు భోజనం పెట్టకుండా వారిని కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు.
- ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్థంగా మారి విద్యార్థులను అవస్థలు పెడుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.
- పాఠశాలలు, గురుకులాలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు కనీసం పట్టెడన్నం కూడా పెట్టడం లేదు అని కేటీఆర్ మండిపడ్డారు.



హైదరాబాద్ : ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల కాలేజీలు, విశ్వవిద్యాలయాల్లో చదువుకుంటున్న పేద విద్యార్థులకు భోజనం పెట్టకుండా వారిని కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. 'అన్నపు రాశులు ఒకచోట, ఆకలి మంటలు ఒకచోట .. హంస తూలికలు ఒకచోట, అలసిన దేహాలు ఒకచోట' అని కవి కాళోజీ నారాయణ రావు చెప్పినట్లు తెలంగాణలో పరిస్థితి నెలకొని ఉందన్నారు. అందాల పోటీల్లో విందులకు

మిగతా..2లో

## ఎల్లుండి నిజామాబాద్‌కు కేంద్ర మంత్రి అమిత్ షా రాక



- పసుపు బోర్డు ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్న కేంద్ర మంత్రి
- 29న మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానాశ్రయానికి రాక
- అక్కడి నుంచి నేరుగా నిజామాబాద్ పర్యటనకు పయనం
- అమిత్ షా పర్యటన కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్న బీజేపీ శ్రేణులు

## రాజకీయం ముసుగులో
# నేరాలు చేసేవాళ్ల ముసుగు తీస్తాం

- ఒకప్పుడు రౌడీల పక్కన నిలబడాలంటేనే రాజకీయ నేతలు సిగ్గుపడేవాళ్లని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.
- ఇప్పుడు రౌడీలే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.
- రాజకీయం ముసుగులో నేరాలు చేసేవాళ్ల ముసుగు తీస్తామని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు.
- గంజాయి పండిస్తాం తమను అడగొద్దని అంటే తాటతీస్తానని సీఎం చంద్రబాబు హెచ్చరించారు.



అమరావతి: ఐటీలో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. దేశంలో అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని ఉద్ఘాటించారు. దేశంలో మోస్ట్ లివబుల్ సిటీ హైదరాబాద్ అని వెల్లడించారు. అమరావతిలో ఏఐ, క్వాంటమ్ వ్యాలీకి ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. సాంకేతికతతో పాటు సంఘవిద్రోహ శక్తులపై దృష్టి సారించామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. ఇవాళ(శుక్రవారం) గుంటూరు జిల్లాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించారు.

మిగతా..2లో

## రాష్ట్రానికి తరలివస్తున్న పరిశ్రమలు ప్రభుత్వ అనుమతులు

- తిమ్మసముద్రంలో గిన్‌ఫ్రా ప్రెసిషన్స్ పరిశ్రమ
- నాయుడుపేటలో సంగం యూనిట్
- తిరుపతి జిల్లాలో సౌర పరిశ్రమ
- భూమి స్వాధీనం చేసుకున్న 14 నెలల్లో ఉత్పత్తి చేపట్టాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

అమరావతి : రాష్ట్రంలో మరో మూడు పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. ఈ మేరకు ప్రభుత్వం వాటికి అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులిచ్చింది. అనంతపురం జిల్లా గిన్‌ఫ్రా ప్రెసిషన్స్ సంస్థ తిమ్మసముద్రంలో పరిశ్రమను ఏర్పాటు చేయనుంది. ఇందులో భాగంగా రూ.1150 కోట్లతో 155ఎంఎం ఆర్టిలరీ గన్‌ల కోసం బైమాడ్యులర్

మిగతా..2లో

## టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయనే
# భయం వద్దు స్మార్ట్ వర్క్ చేయండి

- జీఎఫ్ఎస్‌టీ టూరిజం కాంక్లేవ్‌లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- కార్యక్రమంలో పాల్గొన్న బాబా రామ్‌దేవ్, మంత్రి దుర్గేష్, ఎంపీ కేశినేని చిన్ని
- టూరిజం రంగంలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.
- రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధి చెందేందుకు అన్ని చర్యలు చేపట్టామని
- ఆగస్టు 15లోగా అన్ని సేవలనూ ఆన్‌లైన్‌లోనే అందిస్తామని సీఎం చంద్రబాబు



అమరావతి : అందరూ హెల్తీ, వెల్తీ, హ్యాపీగా ఉండాలనేది తన లక్ష్యమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. విజయవాడలో ఏర్పాటు చేసిన జీఎఫ్?ఎస్?టీ టూరిజం కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ప్రముఖ యోగా గురువు బాబా రామ్‌దేవ్‌తో కలిసి పర్యటక క్యారవాన్లను సీఎం ప్రారంభించారు. టూరిజం రంగంలో రూ. 2 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయని యువత భయపడుతున్నారని కానీ నైపుణ్యం పెంచుకుని స్మార్ట్ వర్క్ చేస్తే ఉద్యోగాలు ఎక్కడికీ పోవని చంద్రబాబు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధి చెందేందుకు అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. భవిష్యత్తు అంతా పర్యాటకరంగానిదే అని తాను ఎప్పుడో చెప్పానన్నారు. దశాబ్దాల క్రితమే భారత్‌లో ఐటీ అభివృద్ధి గురించి

మిగతా..2లో

## లెబనాన్ లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ భీకర దాడులు



- ఇజ్రాయెల్ భీకర వైమానిక దాడులు
- హెజ్‌బొల్లా భూగర్భ స్థావరాలే లక్ష్యంగా దాడి
- బంకర్ బస్టర్ బాంబులతో విరుచుకుపడ్డ సైన్యం
- భారీగా దెబ్బతిన్న భవనాలు, పలువురికి గాయాలు

ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో

మిగతా..2లో

## తిరుమల కల్తీ లడ్డూ కేసు...
# సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక

నిందితులు వివిధ న్యాయస్థానాలలో దాఖలు చేసిన పిటిషన్ల వివరాలను సిట్ తన నివేదికలో సమగ్రంగా పొందుపరిచినట్లు తెలుస్తోంది. కేసు విచారణ సజావుగా సాగకుండా నిందితులు సృష్టిస్తున్న అడ్డంకుల గురించి కూడా న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. దర్యాప్తు ప్రక్రియను అడ్డుకునేందుకు నిందితులు ప్రయత్నిస్తున్నారని సిట్ తన నివేదికలో పేర్కొన్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. అంతేకాకుండా, ఈ కేసులో మరిన్ని తీవ్రమైన ఆరోపణలను కూడా సిట్ తన నివేదికలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. నిందితులు సాక్షులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, వారిని బెదిరింపులకు పాల్పడుతున్నారని సిట్ పేర్కొన్నట్టు సమాచారం. ఈ అంశాలను తీవ్రంగా పరిగణించిన దర్యాప్తు బృందం, వాటిని నివేదికలో పొందుపరిచి సుప్రీంకోర్టుకు తెలియజేసింది. సిట్ నివేదికతో ఈ కేసు విచారణ మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

## మావోయిస్టుల ఆరోపణలపై మంత్రి సీతక్క స్పందన

వ్యతిరేకించాను. ఈ విషయంపై మా పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలతో సమావేశమై చర్చించాను. అడవిలో ఆదివాసుల జోలికి వెళ్లవద్దని, వారిని ఇబ్బంది పెట్టవద్దని నేను, మరో మంత్రి కొండా సురేఖ కలిసి అటవీశాఖ అధికారులకు చాలా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశాం" అని ఆమె వివరించారు. కొందరు రాజకీయ నాయకుల ప్రోద్బలంతో ఒకరిద్దరు అధికారులు మాత్రమే నిబంధనలు అతిక్రమిస్తున్నారని, మిగతా వారెవరూ ఆదివాసీలను ఇబ్బంది పెట్టడం లేదని ఆమె తెలిపారు. అంతకుముందు, మావోయిస్టులు మంత్రి సీతక్కకు ఒక లేఖ రాశారు. ఒకప్పుడు ఉద్యమంలో పనిచేసిన సీతక్క, ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉండి ఆదివాసీల హక్కులను గాలికొదిలేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆదివాసీల హక్కుల ఉల్లంఘనకు ఆమెదే పూర్తి బాధ్యత అని లేఖలో పేర్కొన్నారు. ముఖ్యంగా, కుమురం భీమ్ జిల్లాలో 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించేందుకు ప్రభుత్వం జీవో 49ను తీసుకొచ్చిందని మండిపడ్డారు. కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేందుకే ఈ జీవోను రూపొందించారని విమర్శించారు. ఈ జీవోను తక్షణమే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ లేఖపై మంత్రి సీతక్క వెంటనే స్పందించి తన వైఖరిని స్పష్టం చేశారు.

## ఎల్లుండి నిజామాబాద్‌కు కేంద్ర మంత్రి అమిత్ షా రాక

హైదరాబాద్ :నిజామాబాద్ జిల్లా రైతులు ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఈ కార్యాలయం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం కోసం ఆయన ఈ నెల 29వ తేదీన నిజామాబాద్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి బీజేపీ వర్గాలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నాయి. కేంద్ర మంత్రి అమిత్ షా ఈ నెల 29న మధ్యాహ్నం 1 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ఆయన నేరుగా నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. జిల్లా రైతుల చిరకాల డిమాండ్‌గా ఉన్న పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు.

## పేద విద్యార్థులకు భోజనం పెట్టకుండా
# గోస పెడుతున్న రేవంత్ సర్కార్..

ప్లేటు భోజనం రూ.లక్ష, వేములవాడలో కాంగ్రెస్ సభకు ఆలయ ఆదాయంతో ప్లేటు భోజనం రూ.36 వేలు, ఒక్కో పట్టుపంచెకు రూ.10 వేలు ఖర్చు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. పాఠశాలలు, గురుకులాలు, విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులకు కనీసం పట్టెడన్నం కూడా పెట్టడం లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు అంటూ వందల కోట్లు దండుకునేందుకు టెండర్ వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఉన్న గురుకులాలు, విశ్వవిద్యాలయాలలో భోజనం పెట్టకుండా గోస పెడుతున్నది అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ.. భావి తెలంగాణ భవిష్యత్తును ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బలిపెడుతున్నది. నాడు దేశానికి దిక్సూచిలా నిలిచిన తెలంగాణ విద్యావ్యవస్థ.. నేడు ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తంగా మారి విద్యార్థులను అవస్థలు పెడుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. జాగో విద్యార్థి జాగో.. జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

## హైదరాబాద్‌లో మరో ఫ్లైఓవర్..
# ప్రారంభానికి ముందే కేటీఆర్ ఆసక్తికర ట్వీట్

ఫ్లైఓవర్ నిర్మాణం క్రెడిట్ తమ ప్రభుత్వానిదేనని స్పష్టం చేస్తూనే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

### పీజేఆర్ ఫ్లైఓవర్‌గా నామకరణం

శనివారం ఉదయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్న ఈ ఫ్లైఓవర్‌కు, దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత పి. జనార్దన్ రెడ్డి గౌరవార్థం "పీజేఆర్ ఫ్లైఓవర్"గా నామకరణం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్ వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

### ఇది మా ప్రభుత్వ ఘనత: కేటీఆర్

ఈ ఫ్లైఓవర్ ప్రారంభంపై కేటీఆర్ తన 'ఎక్స్' ఖాతా ద్వారా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఆర్డీపీ) కింద నిర్మించిన మరో కీలక ప్రాజెక్టు అందుబాటులోకి రావడం గర్వంగా, సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్ పౌరుల తరఫున మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. తమ పదేళ్ల పాలనలో హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యను అధిగమించేందుకు 42 ఫ్లైఓవర్లకు ప్రణాళికలు రూపొందించామని, వాటిలో 36 ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని కేటీఆర్ గుర్తుచేశారు. మరో 6 ప్రాజెక్టులు 2024 నాటికి పూర్తి కావాల్సిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై సెటైర్లు వేశారు. "మిగిలిన ప్రాజెక్టులను కాంగ్రెస్ ప్రభుత్వం వారి పాలనాకాలం పూర్తయ్యేలోపు అయినా పూర్తి చేయాలని కోరుకుంటున్నాను" అంటూ ఎద్దేవా చేశారు.

## లెబనాన్ లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ భీకర దాడులు

మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇజ్రాయెల్ తన దృష్టిని లెబనాన్ వైపు సారించింది. శుక్రవారం లెబనాన్‌లోని హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థకు చెందిన భూగర్భ స్థావరాలపై అత్యంత శక్తిమంతమైన 'బంకర్ బస్టర్' బాంబులతో విరుచుకుపడినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఈ చర్యతో ప్రాంతీయంగా తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. లెబనాన్‌లోని పర్వత ప్రాంతాలలో ఉన్న హెజ్‌బొల్లా భూగర్భ స్థావరాలే లక్ష్యంగా తమ వైమానిక దళం ఈ దాడులు జరిపిందని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో హెజ్‌బొల్లాకు చెందిన కీలక ఆయుధాగారాలను ధ్వంసం చేశామని వారు వెల్లడించారు. గతేడాది నవంబర్‌లో అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి, హమాస్‌కు మద్దతుగా హెజ్‌బొల్లా దాడులు చేయడంతోనే ఈ ప్రతిదాడులకు దిగినట్లు ఇజ్రాయెల్ స్పష్టం చేసింది.

### భారీ నష్టం.. శిథిలాల కింద ప్రజలు

ఇజ్రాయెల్ ప్రయోగించిన బంకర్ బస్టర్ బాంబుల ధాటికి అనేక భవనాలు దెబ్బతిన్నాయని, ఈ ఘటనలో పలువురు పాలస్తీనియన్లు గాయపడ్డారని లెబనాన్ వార్తా సంస్థలు నివేదించాయి. బాంబుల తీవ్రతకు కూలిన భవనాల శిథిలాల కింద మరికొందరు చిక్కుకుపోయారని, వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అక్కడి అధికారులు తెలిపారు.

# రాష్ట్రానికి తరలివస్తున్న పరిశ్రమలు
# ప్రభుత్వ అనుమతులు

ఛార్జ్ సిస్టమ్స్ తయారీ యూనిట్?ను నెలకొల్పనుంది. కంపెనీ ఏర్పాటు కోసం ఎకరం రూ.8.30 లక్షల చొప్పున 121.53 ఎకరాలు కేటాయిస్తూ సర్కార్ ఆదేశాలిచ్చింది. భూమి స్వాధీనం చేసుకున్న 14 నెలల్లో ఉత్పత్తి చేపట్టాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. పరిశ్రమ ఏర్పాటుతో 299 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. అదేవిధంగా ట్రిపుల్ బేస్ ప్రొపెల్లెంట్ , సింగిల్ బేస్ ప్రొపెల్లెంట్ యూనిట్‌లను ఈ సంస్థ అదనంగా నెలకొల్పనుంది. మరోవైపు నెల్లూరు జిల్లా నాయుడుపేటలో పరిశ్రమ ఏర్పాటుకు సంగం సంస్థకు ప్రభుత్వం అనుమతిచ్చింది. ఈ క్రమంలో నాయుడుపేట ఎంపీసెజ్‌లో రాయితీపై భూములు కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇందుకోసం ఎకరం రూ.50 లక్షల చొప్పున 22.80 ఎకరాలు కేటాయించింది. రూ.112 కోట్లతో పాలు, ఉత్పత్తుల యూనిట్?ను ఆ సంస్థ నెలకొల్పనుంది. తద్వారా 400 మందికి ఉపాధి లభించనుంది. తిరుపతి జిల్లాలో సౌర పరిశ్రమ ఏర్పాటుకు కృష్ణపట్నం పవర్ కార్పొరేషన్‌కు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. గతంలో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఆ సంస్థ అనుమతులు తీసుకుంది. చిల్లకూరు మండలం తమ్మినపట్నం, మొమ్మిడిలో 350 మెగావాట్ల సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఆదేశాలిచ్చింది. అక్కడ ఆ సంస్థ రూ.1225 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. తద్వారా 575 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించనుంది. ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద సర్కార్ రాయితీలు ప్రకటించింది. ఇందుకోసం తగు చర్యలు తీసుకోవాలని ఏపీఐఐసీ, పరిశ్రమలశాఖ అధికారులను ఆదేశించింది. ఈ మేరకు పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి ఎన్.యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయనే భయం వద్దు
# స్మార్ట్ వర్క్ చేయండి: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



బిల్‌గేట్స్‌తో చర్చించానని గుర్తు చేశారు. తర్వాత బిల్‌గేట్స్ హైదరాబాద్‌లో ఐటీ కేంద్రం ఏర్పాటు చేశారని చెప్పారు. పర్యాటకశాఖకు సలహాదారుగా బాబా రామ్?దేవ్?: ఇటీవల యోగా డేను ఘనంగా జరుపుకున్నామన్న చంద్రబాబు, ఒక్క పిలుపుతో 3 లక్షల మందికి పైగా వచ్చారన్నారు. యోగా డే ఇంతగా విజయవంతం అవుతుందని ఎవరూ ఊహించలేదని, నిర్వహణలో గిన్నిస్ రికార్డు సాధించామని గుర్తు చేశారు. యోగా డేను ఘనంగా నిర్వహించడాన్ని ప్రధాని కూడా ప్రశంసించినట్లు చెప్పుకొచ్చారు. ఆధ్యాత్మికవేత్తగా ఉన్నా బాబా రామ్‌దేవ్ సమాజానికి సేవ చేస్తున్నారని, పర్యాటకశాఖకు సలహాదారుగా ఉండాలని ఆయనను కోరుతున్నానన్నారు. పర్యాటకరంగంలో అనేక ఉద్యోగాలు వస్తాయి: ఆగస్టు 15లోగా అన్ని సేవలనూ ఆన్‌లైన్‌లోనే అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు. పర్యాటకరంగంలో అనేక ఉద్యోగాలు వస్తాయని, రాష్ట్రంలో వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని బాబా రామ్‌దేవ్‌ను కోరారు. యోగా, మెడిటేషన్ గేమ్ ఛేంజర్ కానున్నాయన్న సీఎం, అన్ని రాష్ట్రాల కంటే ఏపీలోనే సేంద్రియ సాగు ఎక్కువ చేస్తున్నామని గుర్తు చేశారు. టెంపుల్ టూరిజం మరింత అభివృద్ధి కావాలని, మన రాష్ట్రానికి అద్భుతమైన సముద్ర తీరం ఉందని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో అనేకచోట్ల అందమైన అటవీ ప్రాంతం ఉందని, పాపికొండలు, కోనసీమ, హార్సిలీహిల్స్‌ను మరింత అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. మదనపల్లె దేశంలోనే గొప్ప వెల్‌నెస్ సెంటర్‌గా మారాలని కోరుకుంటున్నానని చెప్పారు. ప్రతి రంగంలో సంపద సృష్టించాలనేదే తన లక్ష్యమన్న సీఎం, పర్యాటకరంగానికి పారిశ్రామిక హోదా కల్పించిన ప్రభుత్వం తమదని తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలని, విదేశాల్లో ఉన్న భారతీయుల్లో 35 శాతం తెలుగువాళ్లే అని పేర్కొన్నారు. విదేశాల్లో ఎక్కువ ఆదాయం పొందుతున్నదీ తెలుగువాళ్లేనన్నారు. బకింగ్‌హామ్ కాలువ ద్వారా కాకినాడ-చెన్నై మధ్య వాణిజ్యం జరిగేదని గుర్తు చేశారు. బాబా రామ్‌దేవ్ స్పష్టమైన ప్రణాళికతో ముందుకెళ్తారని కొనియాడారు. దేశంలో 1991 తర్వాత పీవీ ఆర్థిక సంస్కరణలు తెచ్చారని, తర్వాత మనదేశంలో ఐటీ బాగా అభివృద్ధి చెందిందని అన్నారు. దేశీయంగా తయారైన ప్రతి ఉత్పత్తిలో అంతర్జాతీయస్థాయి నాణ్యత ఉండాలన్న చంద్రబాబు, సరైన సమయానికి సరైన వ్యక్తి మనకు ప్రధానిగా ఉన్నారని తెలిపారు. మన దేశంలో బిలియనీర్లు బాగా పెరుగుతున్నారని, పేదవాళ్లను పైకి తెచ్చేందుకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. సరైన ప్రణాళికతో ముందుకెళ్తే ప్రజలే గొప్ప సంపదగా మారతారన్న సీఎం, టెక్నాలజీ వల్ల ఉద్యోగాలు పోతాయని యువత భయపడుతున్నారన్నారు. నైపుణ్యం పెంచుకుని స్మార్ట్ వర్క్ చేస్తే ఉద్యోగాలు ఎక్కడికీ పోవని, దేశంలోనే ప్రముఖ టూరిస్ట్ హబ్‌గా ఏపీ మారాలని కోరుకుంటున్నామన్నారు. పర్యాటకరంగం అభివృద్ధిపై ఏటా సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం టూరిజం బ్రోచర్ సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. అదే విధంగా వివిధ సంస్థలతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఈ టూరిజం కాంక్లేవ్‌లో సీఎం చంద్రబాబు, బాబా రామ్?దేవ్?, మంత్రి దుర్గేష్, ఎంపీ కేశినేని చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ పై దాడులను హిరోషిమా అణు దాడులతో పోల్చిన ట్రంప్

మొదటి పేజి తరువాయి



వేసినట్లుగా ఇరాన్ అణు కార్యక్రమం కేవలం కొన్ని నెలలు మాత్రమే వెనక్కి వెళ్లలేదని, దశాబ్దాల పాటు కోలుకోలేనంతగా దెబ్బతీశామని ఆయన వాదించారు. ఈ క్రమంలో, "ఆ దాడితో యుద్ధం ముగిసింది. నేను హిరోషిమా, నాగసాకి ఉదాహరణలు వాడాలనుకోవడం లేదు, కానీ ఇరాన్ పై దాడి కూడా దాదాపు అలాంటిదే" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

### భగ్గుమన్న జపాన్

ట్రంప్ చేసిన ఈ పోలికపై జపాన్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రపంచంలో అణుదాడికి గురైన ఏకైక దేశంగా జపాన్ ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించింది. 1945 ఆగస్టులో జరిగిన ఈ దాడుల్లో సుమారు 1,40,000 మంది ప్రాణాలు కోల్పోగా, లక్షలాది మంది ఇప్పటికీ ఆనాటి గాయాల తాలూకు ఆరోగ్య సమస్యలతో జీవిస్తున్నారు. ఈ వ్యాఖ్యలపై నాగసాకి నగర మేయర్ షిరో సుజుకి స్పందిస్తూ, "ట్రంప్ వ్యాఖ్యలు అణుబాంబు దాడిని సమర్థించేలా ఉన్నాయి. బాంబు దాడికి గురైన నగరం తరఫున ఇది మాకు చాలా విచారకరం" అని అన్నారు. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, అణుబాధితుల హక్కుల సంస్థ 'నిహాన్ హిడాంక్యో' సహ-అధ్యక్షుడు మిమాకి తోషియుకి కూడా ట్రంప్ మాటలను తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యాఖ్యలు అంగీకారయోగ్యం కాదని ఆయన పేర్కొన్నారు. ఇదే సంస్థకు చెందిన మరో బాధితురాలు టెరుకో యోకోయామా మాట్లాడుతూ, నాకు తీవ్రమైన ఆగ్రహం కలుగుతోంది అని వ్యాఖ్యానించారు.

### నిరసనలు, తీర్మానాలు

ట్రంప్ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం నాడు హిరోషిమాలో బాధితులు, పౌరులు నిరసన ప్రదర్శన చేపట్టారు. మరోవైపు, హిరోషిమా చట్టసభ సభ్యులు అణ్వాయుధాల వినియోగాన్ని సమర్థించే ఎలాంటి ప్రకటననైనా తిరస్కరిస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అన్ని సాయుధ ఘర్షణలను శాంతియుతంగానే పరిష్కరించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ విషయంపై జపాన్ ప్రభుత్వం అధికారికంగా ఫిర్యాదు చేస్తుందా అని ప్రశ్నించగా, జపాన్ చీఫ్ క్యాబినెట్ సెక్రటరీ హయాషి యోషిమాస స్పందిస్తూ.. "అణుబాంబుల విషయంలో మా వైఖరిని వాషింగ్టన్‌కు పదేపదే స్పష్టం చేశాం" అని తెలిపారు. ట్రంప్ వ్యాఖ్యలు అమెరికా-జపాన్ సంబంధాలలో ఉన్న సున్నితమైన చారిత్రక అంశాన్ని మరోసారి చర్చకు తీసుకువచ్చాయి.

# రాజకీయం ముసుగులో నేరాలు చేసేవాళ్ల ముసుగు తీస్తాం

మొదటి పేజి తరువాయి



జిందాల్ ఫ్యాక్టరీ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో ల్యాండింగ్ అయ్యారు. సీఎంకు గుంటూరు జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. ఆర్వీఆర్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో పోలీస్ ఏఐ హ్యాకథాన్ నిర్వహించారు. హ్యాకథాన్ ల్యాబ్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అలాగే కృత్రిమ మేధ హ్యాకథాన్ ప్రారంభించారు. అయితే.. పోలీస్ ఏఐ హ్యాకథాన్ మూడు రోజుల పాటు జరగనుంది. పోలీస్ శాఖలో కృత్రిమ మేధ వినియోగంపై పలు ప్రదర్శనలు జరిగాయి. అనంతరం మీడియాతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రౌడీయిజం, నక్సలిజం, స్మగ్లర్లను కట్టడి చేశామని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. టెక్నాలజీ లేనప్పుడే తానేంటో చూపించానని ఉద్ఘాటించారు. ఇప్పుడు టెక్నాలజీ ఉంది.. ఎవరైనా తప్పు చేస్తే ఏం చేయాలో చేసి చూపిస్తానని హెచ్చరించారు. పల్నాడులో ఏం జరిగిందో మీరు చూశారని తెలిపారు. తప్పు చేసి మళ్లీ బుకాయిస్తున్నారని జగన్‌పై మండిపడ్డారు. గంజాయి పండిస్తాం తమను అడగొద్దని అంటే తాటతీస్తానని సీఎం చంద్రబాబు హెచ్చరించారు. తెనాలిలో రౌడీషీటర్లు, గంజాయి బ్యాచ్‌ని మాజీ సీఎం జగన్ పరామర్శించారని దుయ్యబట్టారు. గంజాయి బ్యాచ్ కోసం శాంతిభద్రతల సమస్య సృష్టిస్తే ఊరుకోవాలా అని ప్రశ్నించారు. జగన్ తన బాబాయిని చంపి నా మీద నెపం మోపి నాటకాలు ఆడారని ధ్వజమెత్తారు సీఎం చంద్రబాబు. వివేకాది గుండెపోటు అని ప్రచారం చేసి పోస్టుమార్టం తర్వాత డ్రామా ఆడారని సీఎం చంద్రబాబు విమర్శించారు. పోలీసులు అప్పుడు ఏమాయిపోయారని ప్రశ్నించారు. ఘోరాతి ఘోరంగా చంపినవాళ్లు రాజకీయాలకు అర్హులా అని నిలదీశారు. ఒకప్పుడు రౌడీల పక్కన నిలబడాలంటేనే రాజకీయ నేతలు సిగ్గుపడేవాళ్లని అన్నారు. ఇప్పుడు రౌడీలే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయం ముసుగులో నేరాలు చేసేవాళ్ల ముసుగు తీస్తామని సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇచ్చారు. టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలో పోలీసులే చొరవ తీసుకోవాలని సూచించారు. సీబీఎన్ సీఎంగా ఉంటే క్రిమినల్స్‌కు చోటు ఉండదని స్పష్టం చేశారు. నేర నియంత్రణ అదుపులో ఉన్న రాష్ట్రాల్లోనే అభివృద్ధి సాధ్యమని ఉద్ఘాటించారు. శాంతిభద్రతల వ్యవస్థ పటిష్టంగా ఉంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### గ్రీవెన్స్ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు

రేపటి(శనివారం) నుంచి రెండు రోజులపాటు టీడీపీ కేంద్ర కార్యాలయానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రానున్నారు. చంద్రబాబు రాక సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో భారీగా ఏర్పాట్లు చేపట్టారు. రేపు(శనివారం) పార్టీ కార్యాలయంలో నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొననున్నారు. ఎల్లుండి(ఆదివారం) ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో చంద్రబాబు సమావేశం కానున్నారు. జూన్ 2వ తేదీ నుంచి ప్రజల్లోకి కూటమి నేతలు వెళ్లేలా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ఏడాదిలో ప్రభుత్వం సాధించిన విజయాలు, రాబోయే కాలంలో చేయాల్సిన కార్యక్రమాలను ప్రజలకు కూటమి నేతలు వివరించనున్నారు. ఈ కార్యచరణపై నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు.

## ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫీజులపై
# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..!

మొదటి పేజి తరువాయి



ప్రణాళిక బద్ధంగా ముందుకువెళ్లేలా వ్యవస్థను రూపొందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల్లో మెరుగైన వసతులు, బోధన సిబ్బంది, ల్యాబ్‌లు.. ఏఐసీటీఈ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని ఆశిస్తున్నారు. ఫీజుల నిర్ణయానికి వీటినే ప్రాతిపదిక తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఫీజుల నిర్ణయానికి సంబంధించి ఇస్లామిక్ అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్ వర్సెస్ కర్ణాటక, పీఏ ఇనాందార్ అండ్ అదర్స్ వర్సెస్ మహారాష్ట్ర కేసుల్లో .. ఆయా కళాశాలల్లోని వసతులు, ల్యాబ్‌లు, లెక్చరర్లకు ఆ సంస్థ ఇచ్చే వేతనాలు, బోధన, బోధనేతర సిబ్బంది, కళాశాల భవిష్యత్ ప్రణాళికలు, కళాశాల ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న నిర్ణయాలను ప్రతిపాదిక చేసుకోవాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఫీజుల నిర్ణయంలో సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇంజినీరింగ్ కళాశాలల్లో వసతులు, బోధన సిబ్బంది.. ఇతర వ్యవహారాలపై గత ప్రభుత్వం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖతో తనిఖీలు చేయించింది. ఆ శాఖ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి నివేదిక రూపొందించింది. కానీ గత ప్రభుత్వం ఆ నివేదికపై ఎటువంటి చర్య తీసుకోలేదు. కానీ తమకు నచ్చిన కళాశాలలకు ఫీజులు పెంచుకునే అవకాశాన్ని కల్పించి.. మరికొన్ని కళాశాలలకు మాత్రం పక్షపాత వైఖరితో మొండి చేయి చూపింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఆ నివేదిక పరిశీలనతో పాటు ఇంజినీరింగ్ కళాశాలల్లో అందుతున్న విద్యా ప్రమాణాలను మదింపు చేసి ఫీజులపై నిర్ణయం తీసుకునేందుకు ఒక కమిటీని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో ఇంజినీరింగ్ కళాశాలలో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్దేశిత సమయంలోనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## జగన్ కాంగ్రెస్ లో కలవాల్సిందే..!ఎమర్జెన్సీపై నిస్సిగ్గుగా మోడీ..!



ఏపీలో గత ఎన్నికల్లో ఓటమి పాలైన తర్వాత తిరిగి పుంజుకునేందుకు ప్రయత్నిస్తున్న వైఎస్సార్సీపీపై పీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల ఇవాళ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల నాటికి కాంగ్రెస్ పార్టీతో కూడిన ఇండియా కూటమిలోకి జగన్ వస్తారన్న ప్రచార నేపథ్యంలో షర్మిల వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మరోవైపు దేశంలో గతంలో ఎప్పుడో విధించిన ఎమర్జెన్సీని గుర్తుచేస్తూ ప్రధాని మోడీ చేస్తున్న ప్రచారంపై షర్మిల విమర్శలు ఎక్కుపెట్టారు. ఎమర్జెన్సీ మీద మోడీ నిస్సిగ్గుగా మాట్లాడుతున్నారని షర్మిల ఆరోపించారు. దేశంలో గత 11 ఏళ్లుగా అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తుందన్నారు. వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, సహజ సంపదను దోచుకు తిన్నారని, కులమతాల మధ్య చిచ్చు పెట్టారని షర్మిల గుర్తుచేశారు. మణిపూర్,గోద్రా అల్లర్లు మీ ఎమర్జెన్సీ పాలనకు నిదర్శనం కాదా అని ప్రధాని మోడీని షర్మిల ప్రశ్నించారు.

### ఆ ఎమర్జెన్సీ తో పోల్చితే ఈ ఎమర్జెన్సీ ఎక్కువ అని వ్యాఖ్యానించారు.

పోలవరం ప్రాజెక్టును మోడీ నిర్వీర్యం చేస్తున్నారని షర్మిల ఆరోపించారు. ఎత్తు తగ్గించి అన్యాయం చేస్తుంటే పార్లమెంట్ లో ప్రశ్నించే ఒక్క మగాడు కూడా లేదని వైసీపీ, కూటమి పార్టీల ఎంపీలను ఉద్దేశించి షర్మిల వ్యాఖ్యానించారు. మూడు పార్టీలు మోడీకి తొత్తులుగా మారి పని చేస్తున్నారన్నారు. అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ బలోపేతం అవ్వాల్సిన అవసరం ఉందని షర్మిల తెలిపారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ ఒక మహా సముద్రమని షర్మిల తెలిపారు. పిల్ల కాలువలు అన్ని సముద్రంలో కలవాల్సిందేనంటూ వైసీపీని ఉద్దేశించి ఆమె వ్యాఖ్యానించారు. వైసీపీకి కూడా ఈ సిద్ధాంతం వర్తిస్తుందన్నారు. రాష్ట్రంలో వైసీపీకి ఎటువంటి ఆంక్షలు లేవని,కాంగ్రెస్ పార్టీ మీదే ఆంక్షలు అమలు చేస్తున్నారని కూటమి సర్కార్ పై షర్మిల విమర్శలు చేశారు. వైసీపీ కార్ల కింద జనాలకు తొక్కుతున్నా అన్ని అనుమతులు ఇస్తారని, తమ పోరాటాలకు మమ్మల్ని హౌజ్ అరెస్ట్ లు చేస్తారన్నారు.వినే వాళ్ళు ఉంటే ఏదైనా చెప్తారన్నారు. వైసీపీ కూడా ఇలాగే సింగయ్య హత్య గురించి చెప్తుందన్నారు. వివేకా హత్య మీద మాట మార్చారని, ఇప్పుడు సింగయ్య ది ఏఐ గ్రాఫిక్ అంటున్నారన్నారు.

## మంత్రి సీతక్క ఆశీసులతో..చిన్నారులను ఆశీర్వదించిన కుంజ కుసుమాంజలి సూర్య.



**కొత్తగూడ తెలంగాణ సేన** :మండలం లోని పోగుళ్ల పల్లి కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి చెందిన గద్దె రజిత అశోక్ వారి కుమార్తెలు "శ్రీవర్ష" "అనన్య " శారీ ఫంక్షన్ వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన కుంజ కుసుమాంజలి సూర్య.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి, కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు సుంకరబోయిన మొగిలి. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లావణ్య వెంకన్న.కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ రూఫ్ సింగ్. బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి. కాడబోయిన జంపయ్య మాజీ వైస్ ఎంపీపీ. బోల్లు రమేష్ నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్. నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ నాయకులు, వల్లపు రంజిత్ జిల్లా ఓబీసీ నాయకులు. బోయినేని ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు . చొప్పరి కుమార్. కాయితోజు ఉపేంద్ర చారి బ్లాక్ కమిటీ ప్రధాన కార్యదర్శి. గుంటూక శ్రీను, రమేశ్ , తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్ ను విడుదల చేసిన మాదిగ నాయకులు

**ఆత్మీయ సన్మాన మహోత్సవం మరియు జాతికి సేవలందించిన ప్రముఖులకు ఆత్మీయ సత్కారం**

**సన్మాన వేదిక స్థలం: ఏఎంఆర్ ఉన్నతి కన్వెన్షన్, అల్లునూర్, కరీంనగర్**

**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 27 :** జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో మాదిగ ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్ ను మాదిగ సంఘం నాయకులు అంబాల రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన జమ్మికుంట వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం చేతుల మీదుగా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాదిగ సంఘం నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ తేది: 29-06-2025, రోజున ఉదయం. 10:00 గం?లకు కోర్టు చౌరస్తా అంబేద్కర్ విగ్రహం నుండి బైక్ ర్యాలీతో సభా వేదిక కు రావలెను అని సన్మాన వేదిక స్థలం: %ూవీ=% ఉన్నతి కన్వెన్షన్, అల్లునూర్, కరీంనగర్ లో మాదిగ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట ఇల్లంతకుంట వీణవంక మాదిగ కుటుంబ సభ్యులు మేధావులు ప్రజాప్రతినిధులు సోదర సోదరీమణులు విద్యార్థులు కార్మికులు కర్షకులు పెద్ద ఎత్తున వచ్చి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మాదిగ సంఘము నాయకులు ఆకనపల్లి భద్రయ్య పాతకాల ప్రవీణ్ లింగంపల్లి అన్వేష్ మోరే ప్రశాంత్ ఇమ్మడి రాజు రాచపల్లి రాజ్ కుమార్ సప్పి రజినీకార్ మారపల్లి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీ మీడియా లోగో ఆవిష్కరణ



**హైదరాబాదం తెలంగాణ** సేన. :సీనియర్ జర్నలిస్ట్ కే రాజేంద్రప్రసాద్ సారథ్యంలో నడిచే తెలంగాణ ఉద్యమ గొంతుక టీజీ మీడియా లోగోను ఆవిష్కరించిన జస్టిస్ చంద్రకుమార్, విమలక్క, పృథ్వి రాజ్ యాదవ్,కోలా జనార్దన్ ఉమ్మడి వరంగల్ జిల్లా మీడియా ప్రతినిధి మెరుగు శ్రీనివాస్.

## ఘనంగా లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి చైర్మన్ గా లయన్ డాక్టర్ శైలజ**







**తెలంగాణసేన :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం గజ్వేల్ లో ఫస్ట్ వైస్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ విజయలక్ష్మి, సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ నరసింహారాజు, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ సంజయ్ గుప్త ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి అధ్యక్షురాలు లయన్ డాక్టర్ శైలజ,సెక్రెటరీ,లయన్ డాక్టర్ సుజాత, ట్రెజరర్ లయన్ డాక్టర్ స్రవంతి, కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రముఖులు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ మహతి నూతన కార్యవర్గానికి అభినందనలు తెలుపుతూ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సమాజసేవ కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవలను విస్తృతపరచాలని సూచించారు, ఈ కార్యక్రమంలో లయన్ డాక్టర్ లింగం, లయన్ శ్రీధర్,లయన్ మర్రి ప్రవీణ్,లయన్ పరమేశ్వర చారి, లయన్ పద్మావతి, లయన్ సుజాత,లయన్ రామ్ ఫణిదర్ రావు, లయన్ గుడాల రాధాకృష్ణ,లయన్ నేతి శ్రీనివాస్, లయన్ మల్లేశం గౌడ్, లయన్ దొంతుల సత్యనారాయణ,లయన్ సుమలత,లయన్ పద్మజ, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే





**నర్సంపేట తెలంగాణ సేన** ఖానాపురం మండలం అశోక్ నగర్ గ్రామంలో అధునాతనమైన అంగులతో విశాలవంతమైన వాతావరణంలో 30 ఎకరాలలో 200 కోట్ల రూపాయలతో నిర్మించబోయే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి స్థల సేకరణ నేడు నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి దొంతి మాధవరెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు.. నర్సంపేట నియోజకవర్గానికి రూ..200 కోట్ల నిధులతో ఆధునిక సదుపాయాలతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలును రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది, ఈ ప్రాజెక్టు సాధించడంలో స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి ప్రాధానంగా నిలిచింది..ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గం విద్యారంగ అభివృద్ధిలో ఇది కీలక మైలురాయని, మన నియోజకవర్గ పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశం పొందారన్నారు, ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, ముఖ్యంగా మన నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉందన్నారు, ఈ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి నర్సంపేట నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు, ఈ పాఠశాల ద్వారా గ్రామీణ విద్యార్థులకు సైతం నాణ్యమైన విద్యను సులభంగా పొందగలగడం విశేషమని, ఇది మన నియోజకవర్గ భవిష్యత్ తరాల విద్యాభివృద్ధికి బలమైన పునాది కానుందని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## మొక్కలను నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత



**ముధోల్:27జూన్(తెలంగాణ సేన న్యూస్):** మొక్కలను నాటడం ప్రతి ఒక్క రి బాధ్యత అని గ్రామపంచా యతీ ఈవో అన్వర్ అలీ అ న్నారు. వన మహోత్సవంలో భాగంగా శుక్రవా రం మండల కేంద్రమైన ముధోల్ లోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణ లో మొక్కలను నాటి నీటిని పోసి సంరక్షించాల ని అన్నారు. చెట్లు మానవ మ నుగడకు ఎంతో ముఖ్యమని అన్నారు. మొక్కలను నాటిన ట్లయితే పర్యావరణ పరిరక్షణ కు ఎంతో దోహద పడతాయ న్నారు.

# కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం

**కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వజ్జ సారయ్య**



**కొత్తగూడ తెలంగాణ సేన:** ఎన్నడూ లేని విధంగా కొత్తగూడలో అభివృద్ధి పనులు స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోసం కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి ములుగు అసెంబ్లీ, మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రం గుండంపల్లి క్లస్టర్లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారు సూచనల మేరకు.. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమన్వయ సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ... కొత్తగూడ మండల కేంద్రంలో ఉమ్మడి మండలాలు కొత్తగూడ & గంగారం మండలాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అన్నదమ్ములకు అక్కచెల్లెళ్లకు యువకులకు కృతజ్ఞతలు... తెలుపుతున్నాము... ఎందుకనగా.. ఆనాడు కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న మన రెండు మండలాలు రెండు జెడ్పిటిసిలు రెండు ఎంపీపీలు సర్పంచులు అత్యధికంగా విజయాన్ని కైవాసం చేసుకున్నాము కాంగ్రెస్ పార్టీకి వెన్నంటుగా కార్యకర్తలు నిలిచారు ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను మర్చిపోలేము మన మండలాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ఉన్నందువల్ల మన మంత్రి సీతక్క ప్రత్యేక చొరవ చూపి ఎన్నడూ లేని విధంగా వందల కోట్ల రూపాయలతో.. ప్రధాన రహదారులు, ప్రతి గ్రామాన సీసీ రోడ్లు, సైడ్ కాలువలు డ్రైనేజీలు, కల్వర్టులు బ్రిడ్జిలు ప్రభుత్వ పరంగా నూతన భవనములు నిర్మాణం విద్యా వైద్యం ప్రజలకు అందుబాటులోకి వ్యవసారంగానికి మొదటి ప్రాధాన్యత మహిళలకు ప్రత్యేక స్థానం ఉద్యోగులకు గుర్తింపు ప్రమోషన్లు ప్రజలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి గడపగడపకు ఇంటింటికి చేరినాయి. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, , వంట సబ్సిడీ గ్యాస్, రైతు భరోసా, వరి ధాన్యం ప్రతి క్వింటాకు 500 బోనస్, గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , వ్యవసాయ రంగంకు ఉచిత విద్యుత్ అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రిలీఫ్ ఫండ్ చెక్కులు విడుదల, ఆరోగ్యశ్రీ పెంపు, ఉచిత విద్యతోపాటు కంప్యూటర్ శిక్షణ, పాఠశాలలు ప్రారంభమైనడే విద్యార్థులకు పుస్తకాలు దుస్తులు పంపిణీ కాస్మోటిక్ ప్రత్యేక నిధులు విడుదల, క్రీడలకు ప్రాముఖ్యత, ఉద్యోగ అవకాశాలు, ప్రైవేట్ రంగంలో ప్రత్యేక ఉద్యోగ అవకాశాలు కల్పించారు. గత పది ఏళ్లలో అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వలేదు మన ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చిన ఘనత కాంగ్రెస్, ప్రతి గ్రామ గ్రామాన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ... ఇందిరమ్మ అంటేనే ఇందిరమ్మ ఇల్లు ఇందిరమ్మ ఇల్లు లేని గ్రామం లేదు. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పార్టీ ప్రతి ఇంటింటికి సంక్షేమ పథకాలు నిస్వార్థంగా అందుతున్నాయి రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రతి గ్రామాన కార్యకర్తలు ఐక్యతతో కలిసి మెలిసి పార్టీ కోసం పనిచేసి ఈ యొక్క విజయాలను మంత్రి సీతక్కకు కానుకగా ఇవ్వాలని కోరుకుంటున్నాము . స్థానిక ఎన్నికల్లో సర్పంచులు జడ్పిటిసిలు ఎంపీపీ సొసైటీ చైర్మన్ డైరెక్టర్లు ఉంటేనే ప్రతి గ్రామాన్ని అనుకూలంగా ఏకగ్రీవ తీర్మానాలతో పాటు అభివృద్ధి పనులకు ఎలాంటి ఆటంకం కలగకుండా గ్రామం పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో సంక్షేమ పథకాలతో గ్రామం వెలుగులో విరజిల్లుతాయి కాబట్టి ప్రజలు నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కోరుతూ... కార్యకర్తలలో చిన్న చిన్న విభేదాలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కరిస్తామని అందరు ఐక్యతతో సోదరి సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం కాంగ్రెస్ అంటేనే కార్యకర్తలు కార్యకర్తలు అంటేనే ప్రజలు అందుకనే మనది ప్రజా ప్రభుత్వం ఈ ప్రజా ప్రభుత్వంకు మనమందరం అండగా నిలవాలని మనసారా వేడుకుంటున్నాము.. అని వజ్జ సారయ్య తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చల్ల నారాయణరెడ్డి, సుంకరబోయిన మొగిలి బ్లాక్ అధ్యక్షులు లావణ్య వెంకన్న జిల్లా నాయకులు, బానోతు విజయ మాజీ ఎంపీపీ రూప్సింగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, పులుసం పుష్పలత మాజీ జెడ్పిటిసి, బిట్ల శ్రీనివాస్ క్లస్టర్ ఇంచార్జి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఇర్ప రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధికాయితోజు ఉపేంద్ర చారి బ్లాక్ కమిటీ ప్రధాన కార్యదర్శిగట్టి రమేష్ లక్కాకుల రాజు, గ్రామ దొర పటేల్ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా డివిజన్ కమిటీలు

**తెలంగాణ సేన న్యూస్/ :** జూబ్లీహిల్స్ కాంసెన్సీ యూసుఫ్ గూడా లో జులై 07 తేదీ నాడు ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా డివిజన్ కమిటీలు పల్లె నర్సింగ్ రావు ఆధ్వర్యంలో నిర్వహించడం అయినది. మరియు ముఖ్య అతిథిగా హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి,టీవీ నరసింహ మాదిగ మాట్లాడుతూ ప్రధానమంత్రి స్థాయిలోనే మందకృష్ణ మాదిగా కింద పని చేస్తుంటే మనం ఎవరికి పనిచేస్తున్నాం. ఎవనికి జండా మోస్తున్న. ఎవనికి బానిస చేస్తున్నాం. మందకృష్ణ మాదిగ ఈ దేశాన్ని ప్రపంచాన్ని శాసించే విధంగా నువ్వు పుట్టిన కులాన్ని నువ్వు పుట్టిన జాతిని నీ కులంలో పుట్టినప్పుడు. ఆ జాతికి కృతజ్ఞతగా నీవు ఏం చేస్తున్నావ్. మాదిగ జాతిలో పుట్టినందుకు మాదిగ పదానికి ఒక పవిత్రమైంది గా గొప్ప పేరు తెచ్చిన నాయకునికి కృతజ్ఞతగా మనమేం చేస్తున్నాం. అని ఆయన అన్నారు . మీరందరూ ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ ఉన్నాను.ఈ దేశంలో పీడిత వర్గాల పక్షాన పోరాడుతున్న నాయకుడు ఎవరు.పేదల పక్షాన పోరాడుతున్న నాయకుడు ఎవరు. సంపందవర్గాల కోసం పోరాడుతున్న నాయకుడు ఎవరు. ఆయనే మందకృష్ణ మాదిగా అని అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఇంచార్జి టీవీ.నర్సింహా మాదిగ , పల్లె నర్సింగ్ రావు మాదిగ తెలంగాణ స్టేట్ ఇన్చార్జి , జూబ్లీహిల్స్ కాంసెన్సీ ఇంచార్జి రామకృష్ణ మాదిగ. జూబ్లీహిల్స్ కో ఇన్చార్జి మహేందర్ మాదిగ, హైదరాబాద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిన్న మాదిగ (ప్రేమ్ )ఏముల వెంకటేష్ మాదిగ సీనియర్ నాయకుడు, పురుషోత్తం మాదిగ సీనియర్ నాయకుడు, లక్ష్మయ్య,పాలె నాగరాజ్ పల్లె చందర్ (అరవింద్),పల్లె బాలు,కొండగల్ల మార్సింగ్ రేవు,సాయి పామమాన్, వెంకటేష్,నర్సింగ్.మాభేష్ భావని రాజ్,. రజిని,.సాయి తదితర నాయకులు పాల్గొన్నారు.







## హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ

# కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలి

**విద్యా వ్యాపారం చేస్తు తల్లి దండ్రులను ఇబ్బందులు పెడితే ఊరుకోం.. ఏఐఎస్ఎఫ్**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్**



**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 27 :** హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు కల్పించాలని, మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేయాలని, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ అన్నారు. శుక్రవారం అఖిల భారత విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుని ఆధ్వర్యంలో హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలనుసందర్శించి, విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మండల కార్యదర్శి రాంపెల్లి రోహిత్ అధ్యక్షతన ఏఐఎస్ఎఫ్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక మండల కేంద్రంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలలో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలను అభివృద్ధి పరిచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ కళాశాలల్లో సైన్స్ విద్యార్థులకు ల్యాబ్స్, ఆధునిక టెక్నాలజీకి అనుగుణంగా కంప్యూటర్స్ లాంటి పరికరాలను అందుబాటులో ఉంచి నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోని ప్రైవేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.విద్యార్థులు లేరనే సాకుతో ప్రభుత్వం 12ఎస్సీ గురుకుల ఇంటర్ కళాశాలలను మూసివేసే నిర్ణయాన్ని మానుకోవాలన్నారు. హుజురాబాద్ లో ఉన్నటువంటి ప్రైవేట్ పాఠశాలలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పాఠశాలల వ్యాపార కేంద్రాలుగా మారాయని తమ వద్దనే వస్తువులు కొనాలని పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ టైం బెల్ట్ ఇతర వస్తువులు పోతున్నాయని విద్యార్థులను తల్లిదండ్రులను ఒత్తిళ్లకు గురిచేస్తున్నాయని విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు రాహుల్, గణేష్, పృథ్వీ, శ్రీకాంత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో మినీ స్టేడియం ఏర్పాటు అంశంపై

# మున్సిపల్ కమిషనర్ తో చర్చించిన గంగాడి కృష్ణారెడ్డి...

**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిది జూన్ 27:** హుజురాబాద్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు అంశంపై శుక్రవారం రోజున బిజెపి జిల్లా శాఖ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మున్సిపల్ కమిషనర్ తో చర్చించారు. ఇటీవల కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు జిల్లా అధ్యక్షుడి కృష్ణారెడ్డి , హుజురాబాద్ బిజెపి శ్రేణుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో స్టేడియం ఏర్పాటు వినతిపత్రం సమర్పించారు. ఈ మేరకు గంగాడి కృష్ణారెడ్డి హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ ను కలిసి స్టేడియం నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు , పరిపాలన అనుమతుల విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా స్టేడియం ఏర్పాటు కోసం మున్సిపల్ కమిషనర్,జిల్లా అధికారులు, ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించినట్లు గంగాడి కృష్ణారెడ్డికి తెలియజేశారు. ఎంతోమంది ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉన్నారని , వారికి సరైన మైదానం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఇటీవల కేంద్రమంత్రి బండి సంజయ్ దృష్టికి తీసుకువెళ్తే ఆయన సానుకూలంగా స్పందించారని గంగాడి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.. ముఖ్యంగా గత బిఆర్ఎస్ , నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇక్కడి ప్రాంతంలో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తామని హామీలు ఇచ్చి, ఆ వాగ్దానాన్ని అమలు చేయలేకపోయాయని తెలిపారు. హుజురాబాద్ పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు కోసం అనువైన ప్రాంతాలు ఉన్నాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ఆ ప్రాంతాల్లో మినీ స్టేడియం ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు మున్సిపల్ కమిషనర్ పంపించడం పట్ల ఆయన ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు,జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, సీనియర్ నాయకులు నల్ల సుమన్, కొలిపాక శ్రీనివాస్, యాంసాని శశిధర్,యాళ్ళ సంజీవరెడ్డి, అంకతి వాసు, బోరగాల సారయ్య, కొలిపాక వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

**కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి**

**తెలంగాణ సేన హుజురాబాద్ ప్రతినిధి జూన్ 27 :** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఎవరు కూడా అదేర పడవద్దని కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి అన్నారు జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన చౌదరి కనుకమ్మ లింగయ్య దంపతులకు తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ముగ్గు పోసే కార్యక్రమాన్ని శుక్రవారం రోజున ప్రారంభించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాల హయాంలో ఏ ఒక్క పేద ప్రజానీకానికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని అప్పటి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ప్రస్తుత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసి పేద ప్రజల కష్టాలు తెలుసుకున్నాడని ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సంవత్సర కాలంలోనే ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని హుజురాబాద్ నియోజకవర్గం కూడా 3500 ఇండ్లును కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ బాబు మంత్రుల ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు అనుగుణంగా హుజురాబాద్ నియోజకవర్గానికి 3500 ఇళ్లు మంజూరు చేయించాడని ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు కు ఉప్పుల సాంబశివరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు చౌదరి కనకమ్మ లింగయ్య జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న కాంగ్రెస్ పార్టీ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పల సాంబశివరెడ్డి మడిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాయిత లింగారెడ్డి లను శాలువలతో సత్కరించారు

ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తోట స్వప్న మడిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ కాయిత లింగారెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులు అంజి తదితరులు పాల్గొన్నారు

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 28 -06 - 2025

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నూతన భవన నిర్మాణ కోసం ముగ్గులు పోసిన కుంజ కుసుమాంజలి సూర్య.



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నూతన భవనం నిర్మాణ కోసం తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ అనసూయ సీతక్క వారి సూచనల మేరకు భవన నిర్మాణం ముగ్గులు పోసిన కుంజ కుసుమాంజలి సూర్య...ఈ కార్యక్రమంలో దకాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య. చల్ల నారాయణరెడ్డి రాష్ట్ర నాయకులు, సుంకర బోయిన మొగిలి కొత్తగూడ బ్లాక్ అధ్యక్షులు. లావణ్య వెంకన్న జిల్లా నాయకులు. బానోత్ విజయ రూప్సింగ్ మాజీ ఎంపీపీ %ఢ%, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి.బిట్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి. కాడబోయిన జంపయ్య మాజీ వైస్ ఎంపీపీ. కొత్తగూడ టౌన్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుమ్మడి సమ్మయ్య. రాజం సారంగం కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల నాయకులు. బొల్లు రమేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్. ఇర్ప రాజేశ్వర్ కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి. ముస్కు వెంకన్న కిసాన్ సెల్ మండల అధ్యక్షులు.మల్లెల రణధీర్ కొత్తగూడ మాజీ సర్పంచ్వెలుదండి వేణు కొత్తగూడ టౌన్ ఉపాధ్యక్షులు.వల్లపు రంజిత్ జిల్లా ఓబీసీ నాయకులు.నోముల ప్రశాంత్ యాదవ్ జిల్లా యూత్ నాయకులు. కే ఉపేంద్ర చారి బ్లాక్ ప్రధాన కార్యదర్శి. కందుల సందీప్ పార్టీ ఎన్ రోలర్, సంఘీ సంపత్ ఎస్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

### చిట్కుల శివారెడ్డి

### రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం



**తెలంగాణసేన :** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చిట్కుల శివారెడ్డి అన్నారు శుక్రవారం గజ్వేల్ లో కాంగ్రెస్ పార్టీ శివారెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ పార్టీకే సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు దశలవారీగా అమలు చేస్తూ ప్రజల ఆదరణ అభిమానాలు పొందుతున్న కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ నియోజక వర్గంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జయకేతనం ఎగురవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు, ప్రజా నాయకుడు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి నాయకత్వంలో సిద్దిపేట జిల్లా మొత్తం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ దుందుభి మోగిస్తుందని అన్నారు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం భారత దేశంలో అగ్రగామిగా నిలుస్తుందని, యువతకు ఉద్యోగాలు కల్పించడం,రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,రైతు భరోసా నిధులు పంపిణీ,సన్న వడ్లకు 500 బోనస్,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ బిల్,సన్న బియ్యం పంపిణీ ఇలా ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజాదరణ పొందుతున్న కాంగ్రెస్ పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని అన్నారు.

## స్వాంతన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**సికింద్రాబాద్, జూన్ 27 (హంస వాయిస్):** ప్రజలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, దురలవాట్లకు దూరంగా ఉండాలని భారత్ వికాస్ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.శివరామకృష్ణ అన్నారు. శుక్రవారం పార్సిగుట్ట లోని న్యూ అశోక్ నగర్ కమ్యూనిటీ హాలులో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్వాంతన చారిటబుల్ ట్రస్ట్, గద్దె రామోజీ ఫౌండేషన్, కిమ్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో కిమ్స్ హాస్పిటల్ నుండి జనరల్ ఫిజీషియన్, పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్, గైనకాలజి వైద్యులు 200 మందికి ఉచితంగా బీపీ, షుగర్ పరీక్షించి, ఆరోగ్య సలహాలను, మందులు కూడా అందజేశారు. భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పరీక్షించి, రక్తహీనత ఉన్నవారికి ఐరన్ మాత్రలు అందజేశారు. ఈ శిబిరంలో న్యూ అశోక్ నగర్ కమిటీ అధ్యక్షుడు పిట్ల ఓం ప్రకాష్ ముదిరాజ్, సభ్యులు గిరి, శ్రీనివాస్, రూప్ సాయి, జర్నలిస్ట్ ఎం. రమేష్, క్యాంప్ కో ఆర్డినేటర్ నర్సింగ్ రావు, విక్రమ్, లావణ్య పాల్గొన్నారు.

## నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి




**ముధోల్: 27జూన్ (తెలంగాణ సేన న్యూస్) :** సీజనల్ వ్యాధులు ప్రబలకుం డా గ్రామస్తులు ఇంటి పరిసరా ల్లో నీటి నిల్వలు లేకుండా చూ సుకోవాలని గ్రామ పంచాయతీ ఈవో అన్వర్ అలీ అన్నారు. శు క్రవారం మండల కేంద్రమైన ముధోల్ లోని ఆయా వార్డుల్లో ఫ్రైడే డ్రైడే లో భాగంగా ఇం టింటా తిరుగుతూ నీటి ని ల్వలను పారవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శు క్రవారం డ్రై డేగా పాటిం చాలన్నారు.పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకున్నట్లయి తే డెంగ్యూ ,మలేరియా తదిత ర వ్యాధులు దరిచేరవని అన్నా రు. ఇంటి పరిసరాల్లో చెత్త డబ్బాల్లో, కుండీల్లో నీటి ని ల్వలు లేకుండా చూసుకోవా ల్సిన బాధ్యత అందరి పైన ఉందని అన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం

### పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

### రెవెన్యూ అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి





**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 27.** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి ఆదేశించారు. శుక్రవారం మోత్కూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన పథకం కింద మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడగగా పాఠశాలలో మంచి రుచి కరమైన భోజనం అందిస్తున్నారని కలెక్టర్ కు తెలిపారు. మెనూ ప్రకారం ఇదే విధంగా రుచికరమైన రోజు ఆహారాన్ని విద్యార్థులకు అందజేయాలని సంబంధిత అధికారులను కోరారు. వంట గదిని ఎప్పటికపుడు శుభ్రపరచి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు.విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అన్ని సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ , ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుక రావాలన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంట మోత్కూరు తహసిల్దార్ జ్యోతి, సంబంధిత అధికారులు ఉన్నారు..

## మూడు నెలల రేషన్ ను జూన్ 30 వరకు రెవెన్యూ అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 27. :** రేషన్ షాపుల ద్వారా మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యాన్ని జూన్ 30 వరకు అందజే యనున్నట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి వెల్లడించారు.జూన్ మాసం తో పాటు జూలై ఆగస్టు నెలలకు గాను మూడు నెల రేషన్ పొందాలని సూచించారు. ఇట్టి బియ్యం పంపిణీ విషయంలో తదుపరి ఎలాంటి పొడగింపు ఉత్తర్వులు లేనందున డీలర్ లు అందరూ మీ గ్రామాలలోని లబ్ధిదారులకు తెలియజేయగలరని సూచించారు. అదేవిధంగా లబ్ధిదారులు కూడా మీకు రావలసిన మూడు మాసాల సన్న బియ్యము ను జూన్ 30 లోగా సంబంధిత డీలర్ షాపు పొందాలన్నారు.

## ఈ భూమిని కబ్జా చేయాలనీ చూసిన, అమ్మాలని చూసిన, కొనాలని చూసిన తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తున్నాం

### ఆర్‌సిఎస్, డిబిసిఆర్ఎస్




**కొత్తగూడ తెలంగాణ సేన :** గాంధీనగర్ అమరుడు శంకరన్న స్తూపం వద్ద దళిత బహుజన కూలి రైతు సమాఖ్య మరియు రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. రైతు కూలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మండల యుగంధర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి %జూఖూ×% పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ దైద వెంకన్న మాట్లాడుతూ... ఆదివాసి హక్కుల కోసం 1/70 చట్టం అమలు చేయాలని అలాగే. ఆదివాసులకు పోడు భూములకు పట్టాలు ఇవ్వాలనీ రైతుల కోసం తీసుకొచ్చిన నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలనీ కల్తీ విత్తనాలు తీసుకొచ్చి రైతులను మోసం చేస్తున్న వారిపై అలాగే ఆ షాపులను సీజ్ చేస్తూ కఠిన చర్యలు తీసుకోవాలి అని అన్నారు మరియు అమరుడు శంకరన్న స్థూపం వద్ద ఉన్నటువంటి భూమిని 1994లో ఉమ్మడి %జూ× మీ% జనశక్తి పార్టీ ఆధ్వర్యంలో ఆ భూమిని ఆపడం జరిగిందని . ఆ భూమి అమరవీరుల కుటుంబాలకు కేటాయించిన భూమిని కొంతమంది ఆ భూమిని ఆక్రమించడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. కాబట్టి ఆ భూమిని ఎవరు కొనడం గాని అమ్మటం గానీ కబ్జా చేసిన తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు ఆదివాసీల కోసం 1/70 చట్టం అమలు కోసం మా గూడెంలో మా రాజ్యం కోసం మారోజు వీరన్న, రంగవల్లక్క స్ఫూర్తితో యాదన్న, సరూపక్క, భరతన్న, మల్లన్న, కోమ్మాలు, ధనసరి సాంబన్న, కుంజ రామన్నా రంగన్న, గోపన్న, చంద్రం, కృష్ణరెడ్డి, మంగన్న, కంబల్,ఇలా.... ఎంతోమంది అమరులైనారనీ ఆ అమరుల ఆశయ సాధన కోసం ఆదివాసుల స్వయం పాలన స్వయం రక్షణ కోసం నిరంతరం పోరాడుతామని అన్నారు. ఒకపక్క ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసులను వెళ్లగొట్టి ఆ ప్రాంతంలో నుండి కనిజ సంపదను బహుళ జాతి సంస్థలైనటువంటి అంబానీ ఆదాని కి అప్పజెప్పడం కోస%శీ% కుట్రలు జరుగుతున్నాయి. దానిలో భాగంగానే ఇక్కడ నుండి భూమిని కబ్జ చేయటానికి కొంతమంది శక్తులు ఈ భూమిని కజేయాలనీ చూస్తున్నారనీ. దీని జోలికి ఎవరు వచ్చిన ఊరుకుండే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటికైనా అలాంటి వారు పద్ధతిని మార్చుకొని ఉండాలని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపియుఎస్ఐ ములుగు భూపాలపల్లి జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మ ణ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను కుమార్ కూలి రైతు సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ పిట్టల రాజమౌళి మాతంగి శంకర్ ధనికల రామన్న వరకల జ్యోతక్క కోరే శ్రీను శాంత ఈ బుచ్చయ్య సుభద్రక్క సరళ అంబరీష సీపియుఎస్ఐ పార్టీ మహబూబాద్ జిల్లా కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్, మనుబోతుల మల్లేష్, శనిగరపు బిక్షపతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బకాయిల కోసం డోర్ టు డోర్ క్యాంపెయియన్



**మడుగులపల్లి, తెలంగాణ సేన:** మాడ్గులపల్లి ఏపీఎం బాషపాక చంద్రశేఖర్ ఆధ్వర్యంలో డి ఆర్ డిఎ ,డిఆర్ డిఓ ఆదేశానుసారం లోన్ రికవరీ డ్రైవ్ మండలంలోని మాచనపల్లి, గోపాలపురం గ్రామ సంఘాలలో (వి ఓ లలో) జరిగిన రికవరీ డ్రైవ్ లో స్త్రీ నిధి ఓవర్ డ్యూ రికవరీ కోసం బకాయిపడిన మహిళా సంఘాల సభ్యుల డోర్ టు డోర్ తిరిగి రికవరీ చేశారు.ఈ సందర్భంగా శుక్రవారం మాచనపల్లి గ్రామ సంఘంలో రూ. 1,94,600, గోపాలపురం గ్రామ సంఘంలో రూ. 2,44,313 బకాయిపడిన మహిళా సంఘాల సభ్యుల నుండి రికవరీ చేశారు. మిగిలిన సంఘాల మహిళలు బుధవారం నిర్వహించే రికవరీ డ్రైవ్ లో చెల్లిస్తామని కమిట్మెంట్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏపీఎం బాషపాక చంద్రశేఖర్ మాట్లాడుతూ లోన్ రికవరీ(స్త్రీ నిధి,బ్యాంకు ఋణం సిఐఎఫ్ ఋణం మరియు (PMFME CIF ఋణం) కొరకు జిల్లాలో ప్రతి బుధవారం , శుక్రవారాలలో డి ఆర్ డి ఎ, డిఆర్ డిఓ ఆదేశానుసారం రికవరీ డ్రైవ్ నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా మండలంలోని అన్ని గ్రామ సంఘాలలో (వివో లలో) లోన్ రికవరీ డ్రైవ్ నిర్వహించాము తద్వారా స్త్రీ నిధి బకాయి రూ. 4,98,913 మరియు %జ×ఖీ% బకాయి రూ. 10,000 మొత్తం రూ. 5,08,913 వసూలు చేసి ట్రాన్స్ఫర్ పెట్టినట్లు ఏపీఎం తెలియజేశారు .ఓవర్ డ్యూ అమౌంట్ ఉన్న ప్రతి సంఘం సభ్యురాలు చెల్లించి స్త్రీ నిధి ద్వారా గ్రామంలోనే విరివిగా ఋణాలు పొందాలని తెలియజేశారు. ఈయొక్క రికవరీ డ్రైవ్ లో సిసి లు స్వాగత్ రావు,నాగయ్య,టి.సైదులు స్త్రీ నిధి అసిస్టెంట్ మేనేజర్ ఉమామహేశ్వరి గ్రామ సంఘాల( వివోల)అధ్యక్షురాండ్లు, వివో ఏలు అరుణ మహేందర్, పార్వతమ్మ, సోమయ్య, మీన,శంకర్, జ్యోతి, శంషు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్య వైపు దృష్టిని ఆకర్షణ

### ప్రారంభం నుంచే వార్షిక పరీక్షల కనుగుణంగా పథకం తో బోధన

### అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు జిల్లాలో 200 సైకిళ్లు

### రాష్ట్రస్థాయిలో జిల్లాను ముందు నిలపాలి

### కలెక్టర్ హనుమంతరావు



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్,జూన్ 27.:** ప్రభుత్వ విద్య వైపు ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు కృషి చేయాలని , కళాశాలల, పాఠశాలల ప్రిన్స్ పాల్ లు, ప్రధానోపాధ్యాయుల కు కలెక్టర్ హనుమంతరావు దిశా ఉపదేశం చేశారు.శుక్రవారం కలెక్టరేట్ లో 2025 - 2026 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో, పాఠశాలలో విద్యార్థులు ఎక్కువగా అడ్మిషన్ లు పొందేందుకు కృషి చేయాలని సూచిం చారు. విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ, విద్యా ప్రమాణాలు మెరుగు పరచడానికి , కళాశాలల ప్రిన్సిపల్ లు , ప్రధానోపాధ్యాయులు, మండల విద్య అధికారులు నిబద్ధతతో పనిచేయాలి అన్నారు. విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తూ నందున ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యా బోధన అర్థమయ్యేలా ప్రయత్నించాలి అని పేర్కొన్నారు.ప్రస్తుత సంవత్సరంలో విద్యా వ్యవస్థ లోఎలాంటి మార్పులు తీసుక రావాలి , ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలి అనే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని వివరించారు.గత ఏడాది కంటే ఈసారి ఎక్కువ మంది విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో ముందుకు సాగాలి అని నిర్దేశించారు. రాష్ట్ర స్థాయి లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు ఆ దిశగా ప్రయత్నం సాగించాలి అని తెలిపారు.అందుకు అనుగుణంగా ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సన్నద్ధం అయ్యేలా పథకం రూపొందించుకుని బోధించాలి అని పేర్కొన్నారు.వారానికి ఒక్కసారి స్లిప్ టెస్ట్ లు పెట్టి పరీక్షల సమయానికి పిల్లలపై ఒత్తిడి పెట్టకుండా ఇప్పటి నుండే సన్నద్ధం చేస్తూ , చదివే విధానాన్ని గమనిస్తూ ఉండాలి అన్నారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలని సలహా ఇచ్చారు.మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ,ప్రధానోపాధ్యాయులు , కమిటీ సభ్యులు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు,ప్రతి విద్యార్థికి ఇప్పటి నుండే అభ్యాస దీపిక ఇవ్వాలని కోరారు. ప్రతి రోజు ప్రేయర్ లో వ్యక్తిగత శుభ్రత , డ్రగ్స్ పై అవగాహన కల్పించాలన్నారు. ఆరోగ్యపరంగా బలహీనంగా ఉన్న పిల్లలకు హెల్త్ చెకప్ లు చేయించాలన్నారు. విద్యార్థులచే మొక్కలు నటించేందుకు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి అని, ఈ విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు 200 సైకిళ్లను పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమం లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రోజా రమణి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, జిల్లాలోని ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపాల్ లు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,మండల విద్య అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలి

### ఆర్ పి లు ప్రభుత్వ పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించాలి

### వార్డులలో సిబ్బంది పేరు సెల్ నెంబర్ ల తో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు






**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, జూన్ 27. :** ఉద్యోగ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించాలి అని వార్డు అధికారులకు , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సూచించారు. శుక్రవారం పురపాలక సంఘ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మున్సిపల్ అధికారులు ,సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ.ముఖ్యంగా వార్డు అధికారులు అందరూ ఉద్యోగ బాధ్యతలను వివరిస్తూ వారికి దిశా నిర్దేశం చేశారు. వార్డులలో సిబ్బంది పేరు వారి ఫోన్ నెంబర్ తో కూడిన ఫ్లెక్సీ లను ఏర్పాటు చేయాలనీ చెప్పడం జరిగింది. అధికారి కార్యాలయంలో ఉండకుండా వార్డు లోనే తప్పక ఉండాలన్నారు. ప్రతి రోజు వార్డుల యందు ఉదయం, సాయంత్రం అధికారులు తప్పనిసరిగా సందర్శించాలని, ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ , ప్రతి వార్డులో కార్యాలయం ఏర్పాటు చేయాలని, ఏరియా సమస్య ముఖ్యంగా ఎప్పటి కప్పుడే పరిష్కరించాలన్నారు. వీధి లైట్ల , పారిశుద్ధ్యం , మరణ , జనన ధ్రువీకరణ పత్రాల కొరకు, ఇంటి పన్ను విధింపు, మ్యుటేషన్, భవన నిర్మాణం అనుమతులు, వృత్తి వ్యాపార లైసెన్సులు, వాణిజ్యపరమైన పన్నులు, ఆస్తిపన్ను నీటి పన్ను ఇతర పన్ను వసూళ్లు మొదలగు పనులన్నీ అధికారి అందుబాటులో ఉండి ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని వివరించారు. వార్డులో ఆర్.పి. లు తిరుగుతూ ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. తదుపరి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించి వార్డుల వారీగా యొక్క నిర్మాణ పురోగతిపై సమీక్షించడం జరిగింది. ఇంటి నిర్మాణాలను త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, తహసిల్దార్ అంజిరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రెవెన్యూ అధికారి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను వెంటనే ప్రారంభించాలి : డివైఎఫ్ఐ

### ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడిస్తాం

**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్, జూన్ 27. :** ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రారంభించి వ్యాపారులకు అందుబాటులోనికి తీసుకురావాలని ,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సహాయ కార్యదర్శి గడ్డం వెంకటేష్ ఎండి సలీం డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్మాణం పూర్తి చేసుకున్న సమీకృత మార్కెట్ ను సందర్శించి సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, ప్రారంభించక పోతే ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసును వచ్చాడు ముట్టడిస్తామని హెచ్చరించారు. పట్టణంలోని వ్యాపారులకు వెంటనే అందుబాటులోనికి తీసుకురావాలన్నారు.

పట్టణ ప్రధాన రహదారులకు ఇరు వైపున ఇబ్బందులను తొలగించేందుకు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించడం పట్టింది అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం పూర్తి చేసుకున్నప్పటికీ ఎన్నికల నోటిఫికేషన్ కావడంతో నిర్మాణాన్ని అర్ధాంతరంగా ఆగిపోయిందని, అన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మైనర్ పనులు పూర్తి చేసి ప్రారంభించాలని సూచించారు. అసంపూర్తి పనులు పూర్తి చేసి ప్రారంభం చేయకుండా కాలయాపనం చేయడం ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు అనేకమంది చిరు వ్యాపారస్తులు రోడ్లమీద, వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఉన్న ఉపయోగం లేకపోవడం పాలక ప్రభుత్వా వైఫల్యానికి నిదర్శనంగా పేర్కొన్నారు. ఇతర నియోజకవర్గ కేంద్రాల్లో ఇప్పటికే ప్రారంభించి అందుబాటులోనికి వచ్చాయని, భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న మార్కెట్ ను ప్రారంభించడానికి నాయకులకు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. వీరితోపాటు జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, నరేష్, ఎండి సాజిద్, ఎండి సోహెల్, సయ్యద్ అమన్, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి

### రెవిన్యూ అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్ ,జూన్ 27. :** భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిష్కరించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆదేశించారు. శు క్రవారం అడ్డగూడూరు తహసిల్దార్ కార్యాలయంలో భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ,భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తగు సూచనలు సలహాలు తెలియజేశారు. వచ్చిన ప్రతి దరఖాస్తును భూ భారతి లో నమోదు చేయాలన్నారు. ప్రతి దరఖాస్తుకు నోటీసు జారీ చేసి విచారణ చేసిన అనంతరం భూ సమస్య దరఖాస్తులు పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించి ఫైల్ ఎప్పటికపుడు డిస్పోజ్ చేయాలన్నారు.ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ , భూ సంబంధిత సమస్యలు మార్పులు, చేర్పులు పాత రికార్డుల ఆధారంగానే పరిష్కరించాలని సూచించారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా సమస్యలు పరిష్కరించాలన్నారు.కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# పార్శ్య నోటు పుస్తకాలు స్టేషనరీ ప్యాడ్స్ పంపిణీ

## విత్ యు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, జూన్ 27.** :విత్ యు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పార్శ్య నోటు పుస్తకాలు ప్యాడ్స్ స్టేషనరీ పంపిణీ చేశారు .గురువారం పోచంపల్లి మండలం పెద్దగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు దానయ్య ,వెంకట్ రెడ్డి, లచ్చిమల్ల వెంకన్న ,నాగార్జున రెడ్డి సరిత కుమారి వెంకట్ ఫణీంద్ర ,మనోజు , ఖన్నా ,శివా, విద్యా వాలంటరీస్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# సకలైశ్వర్య ప్రదాయినికి అష్టోత్తర శతనామాల తో విశేష కుంకుమార్చన సేవ



**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్,జూన్ 27.** స్వర్ణ గిరి వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రము లో సకలైశ్వర్య ప్రదాయిని పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో విశేషం కుంకుమార్చన సేవ ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా ఆకట్టుకున్నాయి.అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు,ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించారు. ఉదయం 5:45 నిమిషాలకు స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థమును బంగారు బావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్పమాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. లోక కళ్యాణం కోసం అర్చక స్వాములు శ్రీ సుదర్శన నారసింహ హవనంను నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో,పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీవారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. దివ్య క్షేత్రంలో అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 కు స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ వాయిద్య ధ్వనుల మధ్య భక్త జనులు గీతాలాపనలతో తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణల తో అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు.

# పుణ్యక్షేత్రాల దర్శనానికి వేములవాడ డిపో నుండి ప్రత్యేక బస్సు సేవలు.....




**తెలంగాణ సేన,వేములవాడ,జూన్ 27 :** వేములవాడ ఆర్టీసీ డిపో నుండి ప్రతి శనివారం పుణ్యక్షేత్రాల దర్శనార్థం ప్రత్యేక టూర్ బస్సు సేవలు అందించబడుతున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ బస్సు ప్రతి శనివారం ఉదయం 6:00 గంటలకు కొడిమ్యాల నుండి బయలుదేరి వేములవాడ, మానసా దేవి ఆలయం, వర్గల్ సరస్వతీ దేవి ఆలయం, యాదగిరిగుట్ట మరియు స్వర్ణగిరి వంటి ముఖ్యమైన తీర్థక్షేత్రాలకు ప్రయాణిస్తుంది. ప్రయాణికులు అందులో భక్తి పూర్వకంగా యాత్రను సాగించగలుగుతారు. అదే రోజు రాత్రి బస్సు తిరిగి వేములవాడకు చేరుకుంటుంది. ఈ ప్రత్యేక టూర్ బస్సు సర్వీసులు పర్యాటకులను మరియు భక్తులను దృష్టిలో ఉంచుకొని ప్రారంభించబడినవని అధికారులు వెల్లడించారు. బస్సు సేవలు పొందాలనుకునే వారు కనీసం 30 మంది గుంపుగా నమోదు చేయవలసి ఉంటుంది. భక్తులు తమ సమూహంతో పర్యటనకు వెళ్లదలచినప్పుడు క్రింద పేర్కొన్న నంబర్లలో డిపో అధికారులను సంప్రదించగలరు. సంప్రదించాల్సిన నంబర్లు:వేములవాడ ప్రాంత భక్తులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, ఆధ్యాత్మిక యాత్రకు సన్నద్ధం కావాలని అధికారులు సూచించారు.

# మోసానికి పాల్పడ్డ ఇద్దరు వ్యక్తుల అరెస్ట్.....



**తెలంగాణ సేన,రాజన్న సిరిసిల్ల జిల్లా,జూన్ 27 :** జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన జేసీబీ ఓనర్లకు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి వేములవాడలో గల అగ్రహారంలో కొత్తగా వెంచర్ వేస్తున్నారని అందులో చెట్లను చదును చేయడానికి జెసిబి కావాలని అందుకాను ముందస్తుగా ఎంట్రీ ఫీజు కోసం 9000 రూపాయలు ఇవ్వవలసి ఉంటుందని మాయమాటలు చెప్పి నమ్మించి డబ్బులు స్కానర్ ద్వారా పంపించుకున్నారని, తరువాత అట్టి వ్యక్తులు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడం లేదని తెలిపి, తమ మోసపోయానని గ్రహించి తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా, పోలీసులు తగిన దర్యాప్తు చేసి మట్టి నేరస్తులను చాకచక్యంగా వ్యవహరించి వారిని పట్టుకుని విచారించగా వారు నేరం ఒప్పుకున్నారు. గోల్కొండ చందు కుమార్ వయసు 28 సంవత్సరంలు గ్రామం బాలాపూర్, జిల్లా రంగారెడ్డి,చింతపట్టి పవన్ కుమార్,వయసు 25 సం..లు, గ్రామంబాలాపూర్, జిల్లా రంగారెడ్డి అను వారు, ముస్తాబాద్ మండలం ఆవునూరు గ్రామంలో ఇద్దరిని మరియు ఎల్లారెడ్డిపేట మండలంలోని అగ్రహారం గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని, ఇదేవిధంగా మోసం చేసి వారి వద్ద నుండి డబ్బులు తీసుకున్నారు అని తెలిసిందని వీరి వద్ద నుండి మూడు సెల్ ఫోన్లు మరియు 30 వేల రూపాయలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని గురువారం రోజున వారిని సిరిసిల్ల కోర్టుకు రిమాండ్ కు తరలించడం జరిగిందని సిరిసిల్ల రూరల్ సీఐ తెలిపారు.

# జిల్లాలో పని చేస్తున్న హెూం గార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

## – జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఐపిఎస్




**తెలంగాణ సేన,రాజన్న సిరిసిల్ల జిల్లా,జూన్ 27** : జిల్లాలో పని చేస్తున్న హెూం గార్డుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని డిజిపి కార్యాలయం నుండి వచ్చిన ఉలెన్ జాకెట్స్ %ఢ% రెయిన్ కోట్స్ ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో వారికి అందజేసిన జిల్లా ఎస్పీ.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హెూమ్ గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమని, పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని, ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు.హెూమ్ గార్డ్స్ అధికారులు,సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా తనని సంప్రదించవచ్చని, రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. నిరంతరం ఎండనకా,వాననకా రాత్రింబవళ్ళు కష్టపడి పని చేసే సిబ్బందికి అత్యవసర సమయాలలో ఉలెన్ జాకెట్స్ %ఢ% రెయిన్ కోట్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.విధి నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని, క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ నిబంధనలు ఉల్లగింస్తే భవిష్యత్తులో శాఖ పరమైన ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు యాదగిరి, మధుకర్, హెూమ్ హార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల మీద ప్రేమ ఉంటే 2 ఎకరాల ప్రభుత్వ భూమిని వెనక్కి ఇప్పించు

## ప్రభుత్వ భూమిని కొనుగోలు చేయడం తప్పని నీ మేనల్లుడితో ఒప్పించు

## మీ నిర్వాకం కారణంగా ప్రభుత్వాసుపత్రికి రోడ్డు లేకుండా పోయింది

## జడ్చర్ల ప్రజల కోసమే ప్రభుత్వ భూమి వెనక్కి ఇమ్మని అడుగుతున్నా

## మీరు స్వచ్ఛందంగా ఇవ్వకపోయినా కోర్టులో గెలుస్తా.. ఆస్పత్రికి రోడ్డు వేయిస్తా

## మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సవాల్




**జడ్చర్ల, జూన్ 27 :** మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి జడ్చర్ల ప్రజలపై ఏమాత్రం ప్రేమ ఉన్నా ప్రభుత్వాసుపత్రి ప్రధాన మార్గానికి అవరోధం కల్పిస్తూ ఆయన మేనల్లుడు కొనుగోలు చేసిన 2 ఎకరాల ప్రభుత్వ భూమిని వెనక్కి ఇప్పించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. లక్ష్మారెడ్డి కుటుంబీకులు తాము అక్రమంగా కొనుగోలు చేసిన ప్రభుత్వ భూమిని స్వచ్ఛంధంగా వెనక్కి ఇవ్వకపోయినా కోర్టులో కేసు గెలిచి ఆ భూమిలో నుంచి ఆస్పత్రికి మెయిన్ రోడ్ నుంచి రహదారిని నిర్మించితీరుతామని ధీమా వ్యక్తం చేసారు. జడ్చర్ల కేంద్రంలో నిర్మించిన లయన్స్ సేవా కేంద్రం కొత్త భవన ప్రారంభోత్సవంలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని భవనాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మేనల్లుడు అక్రమంగా కొనుగోలు చేసిన 2 ఎకరాల ప్రభుత్వ భూమిని వెనక్కి ఇస్తే మెయిన్ రోడ్ నుంచి ప్రభుత్వాసుపత్రికి నేరుగా రహదారి సౌకర్యం ఏర్పడుతుందని అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఈ 2 ఎకరాల ప్రభుత్వ భూమి లక్ష్మారెడ్డి మేనల్లుడి చేతిలో ఉన్న కారణంగా ఆస్పత్రికి ఎమర్జెన్సీగా వచ్చే ఆంబులెన్స్ కూడా చుట్టూ తిరిగి గుంతలు నాలాల్లోంచి రావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేసారు. లక్ష్మారెడ్డి మేనల్లుడు, ఆయన సొంత అక్క ప్రభుత్వ భూమిని కొనుగోలు చేసారని దాన్ని వెనక్కి ఇప్పించాలని తాను కోర్టుకు పోతే లక్ష్మారెడ్డి మేనల్లుడు కోర్టుకు పోయి దానికి సంబంధించిన డాక్యుమెంట్లను సమర్పిస్తానని చెప్పారని, అయితే ఇది జరిగి ఆరు నెలలు ఖువుతున్నా ఇప్పటి వరకూ ఆ డాక్యుమెంట్లను కోర్టుకు సమర్పించలేకపోయారని విమర్శించారు. అసైన్ భూమి కొనడం తప్పు అని, దీనిపై తాను నోటీసులు ఇస్తే కోర్టుకు పోయి ఆపడం ఇంకా తప్పు అని పేర్కొన్నారు. లక్ష్మారెడ్డి ప్రభుత్వాసుపత్రిని నాలాలో కట్టించి దానికి రోడ్డు లేకుండా తన మేనల్లుడితో అసైన్డ్ భూమిని కొనుగోలు చేయించారని ఆరోపించారు. లక్ష్మారెడ్డికి నిజంగా జడ్చర్ల ప్రజల మీద ప్రేమ ఉంటే ఆయన పేరు చెప్పి ఆయన మేనల్లుడు అసైన్డ్ భూములను కొనుగోలు చేయడం తప్పు అని చెప్పి ఆ భూములను వెనక్కి ఇప్పించాలని అనిరుధ్ రెడ్డి కోరారు. ఇది తాను తన గురించి అడగడం లేదని, కేవలం జడ్చర్ల ప్రజల మేలు గురించి తాను అడుగుతున్నానని స్పష్టం చేసారు. ఒకవేళ ఆ 2 ఎకరాలను లక్ష్మారెడ్డి బంధువులు వెనక్కి ఇవ్వనప్పటికీ తాము ఈ విషయంగా కోర్టులో గెలుస్తామని, ఆ 2 ఎకరాలు వెనక్కి తీసుకొచ్చి మెయిన్ రోడ్ నుంచి ఆస్పత్రికి రోడ్ వేయించి తీరుతామని ధీమా వ్యక్తం చేసారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏం చేసారో, తాను ఎమ్మెల్యే అయ్యాక జడ్చర్ల ఏం చేసానో అన్నది ప్రజలకు తెలుసునని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు ప్రసంశనీయమని, సభ్యులందరికి శుభాకాంక్షలు తెలిపారు.జడ్చర్లను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గారిని కోరినట్లు చెప్పారు.మహబూబ్నగర్ జిల్లాలో విద్యా అభివృద్ధి కోసం ట్రిపుల్ ఐటీ కళాశాల, నవోదయ పాఠశాల శాంక్షన్ లో తన పాత్రను గుర్తు చేశారు.జడ్చర్ల పాత బస్టాండ్ మరమ్మత్తులు చేసి, తిరిగి ప్రారంభించేందుకు ఆర్టీసీ అధికారులతో చర్చించినట్లు తెలిపారు. గత ప్రభుత్వం తప్పిదం వల్ల అంబేద్కర్ చౌరస్తా వద్ద సర్క్యులర్ సౌకర్యం లేకపోవడం వల్ల బస్సులకు ఇబ్బందులు వస్తున్నాయని, దీనికి శాశ్వత పరిష్కారం చూపిస్తానని పేర్కొన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల విషయంలో అక్రమాలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని, అర్హులైన పేదలకే ఇండ్లు అందజేస్తామని స్పష్టం చేశారు.జడ్చర్ల మున్సిపాలిటీకి ఇప్పటికే మంజూరైన నిధులతో పాటు అదనంగా ?15 కోట్లు మంజూరు చేయించినట్లు చెప్పారు.

# ఆరోగ్యమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## – ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

## – ముఖ్యమంత్రి సహాయ నిధి, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణి చేసిన ప్రభుత్వ విప్







**తెలంగాణ సేన,వేములవాడ,జూన్ 27** :ఆరోగ్యమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో వేములవాడ అర్బన్, పట్టణ పరిదిలో అర్హులైన 76 మంది లబ్ధదారులకు కళ్యాణ లక్ష్మి %ఢ% షాది ముబారాక్ ,18 లక్షల 80 వేల విలువ గల 54 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్దిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్గా మారిందన్నారు. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు.మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్తున్నారు.గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళ తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం,500 కు సిలిండర్,10 లక్షల ఆరోగ్య శ్రీ,నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.దేశంలోని అసమానతలు తొలగించి కుల మత భేదం లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఒక రోల్ మోడల్ గా కుల గణన చేసి నిలిచిందన్నారు.కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం జరుగుతుందన్నారు.ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేయడం జరుగుతుందన్నారు. వేములవాడ పట్టణాన్ని, రాజన్న ఆలయాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నాను అని తెలిపారు.

# మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ ఆత్మీయ సమ్మేళనం

## కాంగ్రెస్ ఇన్చార్జి ఆదం సంతోష్



**సికింద్రాబాద్ 27 జులై తెలంగాణ సేన :** సీతాఫలమండి మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో శనివారం నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనంలో సికింద్రాబాద్ ప్రజలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని నా ఆతిధ్యం స్వీకరించి ఆశీర్వచనాలు అందచేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు సికింద్రాబాద్ కాంగ్రెస్ ఇన్చార్జి ఆదం సంతోష్ ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు. శనివారం సాయంత్రం 7గంటలకు ప్రారంభమయ్యే ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్రంలోని అతిరథ మహారథులు పార్టీలకతీతంగా మంత్రులు, మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు భాగస్వాములు అవుతున్నారని చెప్పడానికి ఎంతగానో సంతోషిస్తున్నానని శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ప్రతి ఏడాది జరుగుతున్న వేడుకలకు విభిన్నంగా ఈ సమ్మేళనం ఉంటుందని చేప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. నా సుఖసంతోషాలతో పాటు కష్టకాలంలో కూడా తన వెంట నడచిన నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని చెప్పారు. సికింద్రాబాద్ బిడ్డగా ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలలో అండగా ఉంటానని హామీనిచ్చారు.

సికింద్రాబాద్ ప్రజల ఆశీర్వాదాలతోనే తన శ్రీమతి ఉమాదేవి రెండు పర్యాయాలు మెట్టుగూడ, బౌద్ధనగర్ డివిజన్లకు కార్పొరేటర్ గా, తన సోదరుడు ఆదం విజయ్ కుమార్ సీతాఫల మండి కార్పొరేటర్ గా సేవలందించారని గుర్తు చేశారు. అంతే కాకుండా తన తనయుడు ఆదమ్ సృజన్ విద్యార్థి నాయకుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా సేవలందించడంలో కూడా సికింద్రాబాద్ ప్రజల ఆశీర్వచనాలు ఉన్నాయని గర్వంగా చెప్పుకోగలను. ఇదే విధమైన ఆదరాభిమానాలు చూపిస్తారని, చూపించాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని దేవుడ్ని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు వెల్లడించారు.

ఈ రోజు రాత్రి మనమంతా మల్టీ పర్పస్ ఫంక్షన్ హాల్ లో జరిగే ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకుంటామని, ఆశిస్తూ, మరొక్క సారి పేరుపేరున ఆహ్వానం పలుకుతున్నారని విజ్ఞప్తి చేశారు.

# పీనట్ బటర్ లేదా బాదం బటర్ వీటిలో ఏది ఆరోగ్యానికి ఎక్కువ మేలు చేస్తుంది



ఫిట్‌నెస్ కోసం తినే ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు. ఇందులో వేరుశెనగ వెన్న , బాదం వెన్నకు చాలా ప్రాముఖ్యత ఇస్తారు. రెండిటిలో పోషకాలు సమృద్ధిగా, కేలరీలు తక్కువగా ఉంటాయి. అయితే ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి ప్రయోజనం అనేది తెలుసుకుని ఎంచుకోవడం సరైనది. వేరుశెనగ వెన్న ఎక్కువ ప్రయోజనకరమా లేదా బాదం వెన్న అనేది ఈ రోజు తెలుసుకుందాం. పస్తుతం అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా చాలా మంది ఊబకాయం సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో ప్రజలు ఫిట్‌నెస్ కోసం వ్యాయామంతో పాటు తినే ఆహారంపై పూర్తి శ్రద్ధ వహిస్తారు. తినే ఆహారంలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు వంటి ముఖ్యమైన పోషకాలు ఉండేలా చూసుకుంటారు. ఈ సందర్భంలో వేరుశెనగ వెన్న , బాదం వెన్న చాలా ఇష్టపడతాయి. ఈ రెండు వెన్నలు వ్యాయామం చేసే వ్యక్తుల ఆహారంలో ముఖ్యమైన భాగం. పీనట్ బటర్ లేదా బాదం బటర్ లో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుంది. ఏది ఎంచుకోవడం మంచిది అనే ప్రశ్న తలెత్తుతుంది. రెండు వెన్నలలో పోషకాలు పుష్కలంగా ఉన్నప్పటికీ రెండింటి పోషకాలు భిన్నంగా ఉంటాయి. వేరుశెనగ వెన్నలో ఎక్కువ మొత్తంలో ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్నాయి. అయితే బాదం వెన్నలో ఎక్కువ విటమిన్ %జు% ఉంటుంది. కనుక మీరు పీనట్ బటర్ లేదా బాదం బటర్ లో ఏది ఎంచుకోవాలా అని గందరగోళంగా ఉంటే. ఈ రోజు వేరుశెనగ , బాదం వెన్నలలో ఏది ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందో తెలుసుకుందాం..

### పీనట్ బటర్, బాదం బటర్ న్యూట్రిషన్

వేరుశెనగ వెన్న, బాదం వెన్న రెండిటిలోనూ పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. వేరుశెనగ వెన్నలో ప్రోటీన్‌తో పాటు ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్ మెగ్నీషియం, ఫోలేట్, భాస్వరం ఉంటాయి. బాదం వెన్నలో విటమిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు (మంచి కొవ్వులు), ఫైబర్, కాల్షియం, ఐరన్, పొటాషియం కూడా సమృద్ధిగా ఉంటుంది.

### ఇంట్లో ఫ్రిడ్జ్ ని ఈ దిశలో పెట్టారా.. కష్టాలకు వెల్కం చెప్పినట్లే

### దేనిలో ఎక్కువ ప్రోటీన్ ఉంటుందంటే

ఫిట్‌నెస్ ప్రియులకు ప్రోటీన్ చాలా ముఖ్యమైన పోషకాహారం. అలాంటి సందర్భంలో పీనట్ బటర్ లేదా బాదం బటర్ ను ఎంచుకుంటారు. అయితే ఈ రెండింటిలోని ప్రోటీన్ కంటెంట్ తెలుసుకోవాలనుకుంటే.. ఒక చెంచా వేరుశెనగ వెన్నలో 4 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. అయితే 1 చెంచా బాదం వెన్నలో 3 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. అలాంటి సందర్భంలో కండరాలను నిర్మించేవారికి వేరుశెనగ వెన్న ప్రోటీన్ మంచి మూలం.

### పీనట్ బటర్, బాదం బటర్ లో ఆరోగ్య ప్రయోజనాలు

వేరుశెనగ వెన్న ప్రోటీన్ మంచి మూలం. అటువంటి పరిస్థితిలో ఇది శాఖాహారులకు ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి (మోనోశాచురేటెడ్ కొవ్వు) మంచిది. ఇది చౌకైన , సులభంగా లభించే వెన్న కూడా. మరోవైపు బాదం వెన్న విటమిన్ %జు% మంచి మూలం. ఇది చర్మానికి, యాంటీఆక్సిడెంట్ ప్రయోజనాలకు మంచిది. ఇందులో ఫైబర్ , మెగ్నీషియం కూడా ఉంటాయి. ఇది జీర్ణక్రియ , రక్తంలో చక్కెర నియంత్రణలో సహాయపడుతుంది.

### రెండిటిలో ఎక్కువ ప్రయోజనకరంగా ఉంటుందంటే

మీరు చౌకైన, ప్రోటీన్ అధికంగా ఉండే వెన్నని తీసుకోవాలనుకుంటే వేరుశెనగ వెన్న మంచి ఎంపిక. ఇది శక్తినిచ్చే , గుండెకు ఆరోగ్యకరమైన మోనోశాచురేటెడ్ కొవ్వులతో నిండి ఉంటుంది. మరోవైపు ఫైబర్, విటమిన్ మెగ్నీషియం వంటి పోషకాలకు ప్రాధాన్యత ఇచ్చినా లేదా వేరుశెనగ తింటే అలెర్జీ ఉన్నవారు బాదం వెన్నని ఎంచుకోవడం మంచిది. ఇది చర్మం, జీర్ణక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు మరింత ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. మొత్తంమీద బడ్జెట్ పరిమితంగా ఉండి.. ప్రోటీన్ కావాలి అనుకుంటే వేరుశెనగ వెన్నను ఎంచుకోండి. అయితే శరీరానికి అధిక మొత్తంలో పోషకాలు కావాలనుకుంటే బాదం వెన్న మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

### మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..

ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణులు అందించిన సమాచారం ప్రకారం ఇక్కడ తెలియజేయడమైనది. ఆరోగ్యరీత్యా ఎలాంటి సమస్యలు ఉన్నానేరుగా వైద్య నిపుణులను సంప్రదించడం మంచిది)

# ఎస్ఎస్ఏ ఉద్యోగుల కల సాకారమయ్యేనా



"నేను అధికారంలోకి వచ్చాక.. చాయ్ తాగినంత సేపట్లో మిమ్మల్ని రెగ్యులరైజ్ చేస్తా" హన్మకొండ ఏకశిలా పార్కు వద్ద ఆందోళన చేస్తున్న సర్వ శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగులతో గత అసెంబ్లీ ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి అన్న మాటలివి. ఆయన సీఎం అయ్యాక ఇన్నాళ్లకైనా ఆ హామీలపై దృష్టి సారిస్తారా? రాష్ట్రంలో దాదాపు ఇరవై వేల మంది సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులు ఇరవై ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో వివిధ హోదాల్లో పని చేస్తున్నారు. మండల వనరుల కేంద్రం, భవిత కేంద్రాల్లో, పాఠశాల స్థాయిలోని కేజీబీవీల్లో, డీపీఓ కార్యాలయంలో ఇలా పలు శాఖల్లో వీరు విధులు నిర్వర్తిస్తున్నారు. పది, ఇంటర్ ఫలితాల్లో గురుకుల పాఠశాలలతో సమానంగా కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ చూపుతున్నారు. ఇందులో ఎస్ఎస్ఏ ఉద్యోగుల తోడ్పాటు ఎనలేనిది. గత సమ్మె సమయంలో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీతో ఏ ప్రయోజనమూ సాధించకుండానే ఎస్ఎస్ఏ ఉద్యోగులు సమ్మెను విరమించారు. కొత్త ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడచినా ప్రభుత్వం స్పందించకపోవడంతో గత డిసెంబర్‌లో వారు మళ్లీ సమ్మెకు దిగారు. మొత్తంగా 28 రోజులు సమ్మెలో పాల్గొన్నారు. ప్రభుత్వ పెద్దల హామీతో, విద్యార్థుల పరీక్షలనూ దృష్టిలో ఉంచుకొని మళ్లీ సమ్మెను విరమించారు. గతంలో హామీ ఇచ్చినట్టుగా... 'ఎస్ఎస్ఏ ఆర్థిక సంబంధ అంశాలు క్యాబినెట్ సబ్ కమిటీకి అప్పగింత, టర్మినేషన్ విధానం రద్దు, 28 రోజుల సమ్మె కాలపు పూర్తి వేతనం చెల్లింపు, పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లకు పూర్తి ఏడాది వేతనం చెల్లింపు, ప్రతి సంవత్సరం 20 శాతం జీతాల పెంపుతో పాటు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా ఏడాదికి పురుషులకు 22, మహిళలకు 27 సీఎల్స్, ఆప్షనల్ హాలిడేస్, అనారోగ్య పరిస్థితుల్లో వేతనంతో కూడిన సెలవులు, చైల్డ్ కేర్ లీవ్స్, రెసిడెన్షియల్ క్లస్టర్ల పెంపు' వంటి డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించాలి. కాంట్రాక్ట్ ఉద్యోగులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయాలన్నప్పుడు కొన్ని సాంకేతిక, న్యాయపరమైన అడ్డంకులు రావచ్చు. ఇప్పటివరకు ఎస్ఎస్ఏలో రెగ్యులర్ ఉద్యోగులంటూ ఎవరూ లేరు కాబట్టి వీరికి అలాంటి అడ్డంకులేవి రావు. రాతపరీక్ష, మెరిట్, రోస్టర్ ప్రకారమే వీరు భర్తీ అయ్యారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాలతో (206 సంఘాలు)ఏర్పడిన టీజీఈ జేఏసీలో సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులు కూడా భాగంగా ఉన్నారు. జేఏసీ 57 డిమాండ్లలో వారి డిమాండ్లు కూడా ఉన్నాయి. జేఏసీ డిమాండ్లపై ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులతో కమిటీ ఏర్పాటవడం సంతోషకరం. ఇప్పటికైనా వారు మా జేఏసీ డిమాండ్లను పరిశీలించి, మాకు సత్వర న్యాయం చేయాలి.

# జాతికిబాట పైడిమర్రి ప్రతిజ్ఞ



జాతీయ గీతం, జాతీయ గేయాలను ఎవరు రచించారని విద్యార్థులనడిగితే.. ఠక్కున సమాధానం చెప్తారు. ఆ రచయితలకు చరిత్రలో సముచిత స్థానం లభించింది. 'ప్రతిజ్ఞ' రచయిత ఎవరని అడిగితే మాత్రం కొందరే సమాధానం చెప్తారు! జూన్ 10, 1916లో నల్లగొండ జిల్లా అన్నెపర్తి గ్రామంలో పైడిమర్రి వెంకటసుబ్బారావు జన్మించారు. పలు భాషల్లో ప్రావీణ్యం ఉన్న పైడిమర్రి.. వెట్టిచాకిరి, భూస్వామ్య వ్యవస్థలకు వ్యతిరేకంగా పలు రచనలు చేశారు. ఆయన తన 18వ ఏటనే 'కాలభైరవుడు' కలం పేరుతో ఓ నవల రాశారు. 'ఉషస్సు కథలు' కథా సంపుటిని రచించారు. దేవదత్తుడు, తులసీదాస్, త్యాగరాజు మొదలైన పద్యకావ్యాలు, బ్రహ్మచర్యం, గృహస్థ జీవితం, స్త్రీధర్మం, ఫిరదౌసి, శ్రీమతి అనే నాటకాలు రాశారు. అనేక అనువాద రచనలూ చేశారు. 1945-46సంవత్సరాల్లో నల్లగొండలో నిర్వహించిన ఆంధ్ర సారస్వత పరిషత్తు సభల్లో ప్రముఖ పాత్ర వహించారు. ప్రతిజ్ఞను పైడిమర్రి 1962లో రచించారు. దాన్ని చదివి ఉప్పొంగిపోయిన సాహితీవేత్త తెన్నేటి విశ్వనాథం, నాటి విద్యాశాఖ మంత్రి పీవీజీ రాజు దృష్టికి తీసుకెళ్లారు. తరువాత బెంగళూరులో నిర్వహించిన కేంద్ర విద్యా సలహా మండలి సమావేశంలో ఈ రచనను జాతీయ ప్రతిజ్ఞగా ఆమోదించారు. 'భారతదేశం నా మాతృభూమి..' అంటూ సాగే ప్రతిజ్ఞ (జనవరి 26, 1965 నుంచి) దేశంలోని ప్రతి పాఠశాలలో రేపటి పౌరుల గుండెల నిండా దేశభక్తిని పాదుకొల్పుతున్నది. పైడిమర్రి పేరు అంతగా ప్రాచుర్యంలో లేకపోవడం పెద్ద చారిత్రక తప్పిదంగా నేటితరం రచయితలు, మేధావులు గుర్తించారు. ఎలికట్టి శంకర్రావు 2011లో 'ప్రతిజ్ఞ పదశిల్పి పైడిమర్రి' అనే పేరుతో ప్రత్యేక సంచికను ప్రచురించారు. అంతకుముందు ఇదే పేరుతో ఆంధ్రజ్యోతి దినపత్రిక ఓ వ్యాసాన్ని ప్రచురించింది. పైడిమర్రి జీవితచరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని జన విజ్ఞాన వేదిక డిమాండ్ చేసింది. ఫలితంగా 6వ తరగతి తెలుగు పాఠ్యపుస్తకంలో పైడిమర్రి జీవిత చరిత్రను పొందుపర్చారు. పైడిమర్రి జీవిత చరిత్రను ఎం.రాంప్రదీప్ తెలుగులో 'భారతదేశం నా మాతృభూమి' పేరుతోనూ, ఆంగ్లంలో 'ది ఫర్గాటెన్ పేట్రియాట్' పేరిట ప్రచురించారు. పైడిమర్రి విగ్రహాన్ని ఆయన స్వగ్రామంలో ఏర్పాటు చేయిస్తామని ఆయన శతజయంతి ఉత్సవాల సందర్భంగా 2016లో తెలంగాణ సాహితీవేత్తలు ప్రకటించారు. కానీ అది నేటికీ కార్యరూపం దాల్చకపోవడం విచారకరం. దేశానికి 'ప్రతిజ్ఞ'ను అందించిన పైడిమర్రిని సముచితంగా గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పాలను ఇలా మరిగిస్తే.. ఆరోగ్యానికి ముప్పు తప్పదు..



నేటి కాలంలో ప్రజలు తమ ఇళ్లలో రాగి, ఇత్తడి వంటి అనేక రకాల లోహ పాత్రలను ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. అయితే, పొరపాటున కూడా ఈ పాత్రలలో పాలు మరిగించడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే పాలు విషపూరితంగా మారే అవకాశం ఉందని చెబుతున్నారు. పాలను ఏ పాత్రలలో మరిగించడం ప్రమాదకరమో, ఏ పాత్రలలో మరిగించడం సురక్షితమో ఇప్పుడు తెలుసుకుందాం..

**రాగి పాత్రలు**

రాగి పాత్రలో నిల్వ చేసిన నీరు తాగడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. కానీ పాలు లేదా పాల ఉత్పత్తులను పొరపాటున కూడా రాగి పాత్రలో ఉడికించకూడదు లేదా నిల్వ చేయకూడదు. పాలను రాగిలో వేడి చేసిన వెంటనే, అది పాలలో కరగడం ప్రారంభమవుతుంది. దీనివల్ల పాలు విషపూరితంగా మారుతాయి.

**ఇత్తడి పాత్రలు**

ఇత్తడి పాత్రలు చాలా మందికి సంప్రదాయంగా ఇష్టమైనవే. కానీ ఇందులో లోపలి పొర (టిన్ లైనింగ్) లేకపోతే, దాని లోహం నేరుగా పాలతో రియాక్ట్ అవుతుంది. దీని వల్ల పాలు త్వరగా పాడవుతాయి. ఆరోగ్యానికి హానికరంగా మారుతాయి.

**అల్యూమినియం పాత్రలు**

అల్యూమినియం పాత్రలు రోజువారీ వంటలో ఎక్కువగా వాడతారు. కానీ ఇందులో ఎక్కువసేపు పాలు మరిగిస్తే అల్యూమినియం పాలలోకి చేరి అది తినేవారికి నెమ్మదిగా నష్టాన్ని కలిగిస్తుంది.

**నాణ్యత లేని స్టీల్ పాత్రలు**

చౌకగా దొరికే స్టీల్ పాత్రలు ఫుడ్ గ్రేడ్ కాకపోతే అందులో ఉండే లోహాలు వేడికి లొంగి పాలలోకి కలిసే ప్రమాదం ఉంది. దీని వల్ల పాలు విషపూరితంగా మారుతాయి.

**గాజు పాత్రలు**

గాజు రసాయనాలతో రియాక్ట్ కావు. అందుకే గాజు పాత్రలలో పాలను ఉడికించడం పూర్తిగా సురక్షితం. కానీ గాజు పగిలే అవకాశం ఎక్కువగా ఉండటం వల్ల జాగ్రత్తగా వాడాలి.

# పదకొండేళ్లుగా పరిగెడుతున్న పురోగతి




మన దేశ ఆర్థిక వ్యవస్థ 2014కి ముందు నత్తనడక నడిచేది. సరైన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోయేవి. ఎక్కడ చూసినా అవినీతి, దిగజారిన శాంతిభద్రతలు, నిర్భయ వంటి ఘటనలు, నక్సల్స్ విధ్వంసం, కశ్మీర్‌లో రాళ్ల దాడులు, తెలుగు రాష్ట్రాల్లో విభజన చిచ్చుతో మంటలు. 2025 నాటికిమన దేశం ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారింది. ఆరోగ్య, సాంకేతిక విద్యలో ప్రపంచస్థాయి ఇన్‌స్టిట్యూట్స్ వెలిశాయి. పరిశ్రమలు, పెట్టుబడులు వెల్లువలా వచ్చిపడ్డాయి. అవినీతి తగ్గిపోయింది. దేశవ్యాప్తంగా అద్భుతమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి జరిగింది. కశ్మీర్ సమస్య, అయోధ్య సమస్యలు పరిష్కారమయ్యాయి. నక్సల్ ఉద్యమం చివరి దశకు చేరింది. విభజిత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తున్నది. ఆశల్లేని స్థితి నుంచి జీవం పోసి పరుగులు పెట్టించే శక్తి వల్లనే గత పదకొండేళ్ళలో ఈ మార్పు సాధ్యమైంది. ఆ శక్తి ప్రధానమంత్రి మోదీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్డీఏ). దేశంలో ఎన్డీఏ పాలనకు 11 ఏళ్లు పూర్తవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 2014-18 మధ్య ఎన్డీఏ పాలనలో పోలవరం ప్రాజెక్టు ఊహించని పురోగతి సాధించింది. 2019 నాటికి పోలవరం పనులు 72 శాతం పూర్తయ్యాయి. దీనికి కారణం డబుల్ ఇంజిన్ సర్కార్. తర్వాత ఐదేళ్ళ వైసీపీ పాలనలో జరిగిన పనులు 3.84శాతం మాత్రమే. ఇప్పుడు గత ఏడాదిలో డబుల్ ఇంజిన్ పాలనలో జరిగిన పనులు 5.93శాతం. ఐదేళ్లలో జరిగిన పనుల కన్నా ఏడాదిలో జరిగింది చాలా ఎక్కువ. ఒక్క పోలవరం మాత్రమే కాదు, డబుల్ ఇంజిన్ పాలనలో అమరావతి నిర్మాణం పరుగులు పెట్టింది. మళ్లీ ఇప్పుడు ఆ వేగం కనిపిస్తోంది. పదకొండేళ్ల మోదీ పాలనలో భారత పురోగతి అంకెల్లో చెప్పుకుంటే ఇంత పురోగమించామా అని మనం ఆశ్చర్యపోతాం. 2014లో భారతదేశ నామినల్ జీడీపీ సుమారు 2.1 ట్రిలియన్ యూఎస్ డాలర్లు. 2025%-%26 ఆర్థిక సంవత్సరంలో నామినల్ జీడీపీ సుమారు 4.3 ట్రిలియన్ యూఎస్ డాలర్లు. పదకొండేళ్లలో జీడీపీ రెట్టింపు అయింది. జపాన్‌ను అధిగమించి భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచింది. పర్చేసింగ్ పవర్ పారిటీ' (%ప్రా%) ఆధారంగా, భారతదేశం ప్రపంచంలో చైనా, అమెరికాల తర్వాత మూడవ స్థానంలో ఉంది. అదే పదకొండేళ్ల కిందట భారత్ స్థానం 20! భారత్ విదేశాంగ విధానం ఎంత బలంగా ఉందో పాకిస్తాన్‌పై ఆపే పదకొండేళ్లుగా పరిగెడుతున్న పురోగతి ంషన్ సిందూర్ నిరూపించింది. పాకిస్థాన్‌కు చైనా, టర్కీ మద్దతు తెలిపాయి. అంతమాత్రానికే ఆ దేశానికి ప్రపంచమంతా అండగా ఉందని మన దేశంలో ఉంటూ మన దేశానికే వ్యతిరేకంగా మాట్లాడేవారు చెబుతూ ఉంటారు. కానీ భారత్ సూపర్ పవర్‌గా ఎదిగితే తమ ఆధిపత్యానికి భంగం కలుగుతుందని భయపడే దేశాలు, మతమౌఢ్యం ఎక్కువగా గల దేశాలు మాత్రమే పాకిస్థాన్‌కు మద్దతు పలికాయి. మిగతా ప్రపంచం అంతా పహల్గాం దాడిని ఖండించింది. ఆపరేషన్ సిందూర్‌ను అభినందించింది. అంతర్జాతీయంగా భారత్ ఇమేజ్ పెరగడానికి ముఖ్య కారణం అంతర్గత అభివృద్ధి. అన్ని రాష్ట్రాలు కలిస్తేనే భారతదేశమనే స్ఫూర్తిని టీమ్ ఇండియాగా భావించిన ప్రధానమంత్రి మోదీ అన్ని రాష్ట్రాలు సమానంగా అభివృద్ధి చెందేలా పదకొండేళ్లుగా సమర్థవంతమైన పాలన అందిస్తున్నారు. ఈ పదకొండేళ్ల కాలంలో దేశంలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందాయి. భారత్‌మాల పరియోజన ద్వారా సుమారు 50వేల కిలోమీటర్ల జాతీయ రహదారులు నిర్మించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా 550 జిల్లా కేంద్రాలను నాలుగు%-%లేన్ హైవేల ద్వారా అనుసంధానించారు. భారతదేశ తీరప్రాంత మౌలిక సదుపాయాల ఆధునీకరణ, కొత్త ఓడరేవుల నిర్మాణం, తీర ఆర్థిక మండళ్ల అభివృద్ధి కోసం లక్షల కోట్లు ఖర్చు చేశారు. 1,386కి.మీ పొడవైన ఢిల్లీ, ముంబై ఎక్స్‌ప్రెస్ హైవేను లక్ష కోట్లతో పూర్తి చేస్తున్నారు. ముంబై ట్రాన్స్ హార్బర్ లింక్, చినాబ్ బ్రిడ్జి వంటి ఇంజనీరింగ్ అద్భుతాలు ఇందులో ఉన్నాయి. దేశం పురోగతికి అభివృద్ధి ఎంత ముఖ్యమో ప్రజా సంక్షేమం కూడా అంతే ముఖ్యం. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2025 నాటికి 3 కోట్ల అదనపు ఇళ్లను నిర్మిస్తోంది. 25 కోట్ల మంది పేదలకు గృహభద్రతను అందిస్తుంది. స్వచ్ఛ భారత్ అభియాన్ ద్వారా 2024 నాటికి దేశవ్యాప్తంగా 10 కోట్లకు పైగా గృహాలకు టాయిలెట్లు నిర్మించారు. ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా 2024 నాటికి 10 కోట్లకు పైగా కుటుంబాలు లబ్ధి పొందాయి. ఆరోగ్య ప్రమాణాలు పెంచుకున్నాయి. ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా 2024 నాటికి 10 కోట్లకు పైగా ఎల్‌పీజీ కనెక్షన్‌లు అందించారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా 2024 నాటికి 12 కోట్లకు పైగా రైతులకు రూ.2.5లక్షల కోట్లకు పైగా నేరుగా బదిలీ చేశారు. 'నేషన్ ఫస్ట్' నినాదంతో దేశాన్ని ప్రపంచం స్థాయి శక్తిగా మార్చే లక్ష్యంతో పాలన సాగిస్తే ఎన్ని అద్భుతాలు చేయవచ్చో ఈ పదకొండేళ్ల ప్రధాని మోదీ పాలనలో ఋజువైంది. ఇదే వేగంతో, దార్శనికతతో ముందుకు సాగితే వచ్చే దశాబ్దంలో భారత్ ప్రపంచాన్ని శాసిస్తుంది.

# తెలంగాణ జీవన స్పర్శ బాపు






ఎవరికైనా తల్లిదండ్రులే ఆదర్శం. బిడ్డలకు వారే నిజమైన హీరోలు. హీరోలంటే 'రీల్' జీవితంలోని వారు కాదు, 'రియల్' జీవితంలోని వారు. ఆ తల్లిదండ్రులు లేని రోజొకటి వస్తుందనే విషయం ఊహకు కూడా రాదు. అకస్మాత్తుగా కన్నవారు దూర మైతే ఆ దుఃఖం ఎంత వేదనాభరితమో ఊహించాల్సిందే. గడ్డం సతీష్ పుస్తకం 'బాపు' అలాంటి వేదనాభరిత తలపోత. గడ్డం సతీష్ తండ్రి రామస్వామి తెలంగాణ పల్లె పేద రైతు. తల్లి అజ్జిరవ్వ (వజ్రమ్మ). 30 గుంటల తరిపొలం, 10 గుంటల శెల్క (పెరడి)లో జీవితమంతా ఆ మట్టితోనే బతికిన పేద రైతు. ఆరుగాలం కష్టించి పనిచేసినా ఆ పూటకు ఎల్లదీసుకోవటమే కనాకష్టంగా జీవితాన్ని గడిపిన కష్టజీవి. ఉన్నొక్క బిడ్డ పెండ్లి కోసం తరిపొలాన్ని, కన్న కొడుకు కాలేజీ ఫీజు కోసం ఇంటి పైకప్పుగా ఉన్న రేకులను అమ్మిన కూలి రైతు. ఆయన జీవితాన్ని చెప్పే క్రమంలో తెలంగాణ జీవన సౌందర్యం ఈ పుస్తకం పేజీల నిండా పరుచుకున్నది. 'బాపు'లో విజువల్ ఫ్రేమ్ లన్నీ రవివర్మ గీసిన అందమైన సహజమైన తెలంగాణ జీవన చిత్రాల వంటివి. ఈ పుస్తకంలో ఉన్న ఇరవై రెండు దృశ్య ఖండికలలో మొదటి మూడు సతీష్ తండ్రి గడ్డం రామస్వామి స్మరణలో రాసినవి కాగా, తర్వాతి ఆరు ఆయనతో ఉన్న ఆవిరవని అనుభవాలు, జ్ఞాపకాలు. సతీష్ రాతలో ఉత్తర తెలం గాణ యాస వన్నెలద్దుకున్నది. తెలంగాణ మట్టి పరిమళం అద్దుకున్న భాష ఎంత అందమైనదో సతీష్ రాసిన ప్రతి వాక్యం లోనూ కనపడుతుంది: "ఎప్పుడు అడ్లమ్మినా లాగోడి కర్సులు, కైకిలోళ్ల కర్సులు అన్నివోను మిగిలేటియి రెండు వేలో, మూడు వేలో. అవిదెచ్చి అజ్జిరవ్వకిస్తే వాటిని ఓరకు వెట్టేది అమ్మ. ఓరకు వెట్టుడంటే బ్యాంకు లాకర్లనో, అల్మార్లనో గాదు. ఇటుకపెల్లల కిందనో, బియ్యం సంచిల్నో.. సందుగుల్నో దాసివెట్టేది. ఇగ ఇంట్ల పైసలుంటే బాపు చేతులుత్తగుండయి. వాటిని నాల్గయిదు సార్లు లెక్కవేద్తడు. అట్లెందుకు, అన్ని సార్లు లెక్కవెడ్తవే బాపు.. అని నేనోసారి అడిగిన. 'మీ అయ్య ఊకె లెక్కవెడ్తే పైసలు డబులైతయిరా' అని అజ్జిరవ్వ పరాష్కమాడుకుంట ఇల్లూడుస్తున్నది. 'నిజమేనానె బాపు' అని అడిగిన. 'దాని మొకం.. అదట్లనే ఒర్రుతది బిడ్డా. మన జేతుల గిన్నిగనం పైసలెప్పుడుంటయిరా, అడ్ల పైసలొచ్చినప్పుడేనాయె! రెండు మూడ్రోజులైతే ఎక్కడియక్కడ గడ్తం. అట్లా గట్టినంక మనకేం ఉంటయి. ఐదార్నెల్లు కట్టవడ్తె అచ్చిన పైసల్ని నాలుగైదు సార్లనన్న లెక్కవెట్టుకోవద్దారా? కట్టాన్ని కండ్ల నిండా సూసుకోవద్దారా కొడుకా?" ('రేకుల కింద రెక్కలు') ఆరుగాలం కష్టపడి పంట చేతికొచ్చినంక పెట్టుబడులు, చేసిన అప్పులు పోను ఏమీ మిగలని జీవితాలకు, వడ్లు మార్కెట్‌కు పంపి అమ్మిన తర్వాత వచ్చిన బిల్లు పైసలనే తనివిదీరా లెక్కవెట్టి తుర్తిపడే తెలంగాణ రైతు జీవితాల మురిపాలు, ఆనందాలకు ఇదొక తార్కానం. తెలంగాణ జన జీవితంలోని కష్టనష్టాలు, కన్నీళ్లు, చిన్న చిన్న ఆనందాలు, పిల్లల మురిపాలు ఒక ఎత్తు అయితే, శ్రమజీవుల జీవనంలోని ప్రజాస్వామికత మరో ఎత్తు. స్త్రీ పురుష సమానత్వం విలువల గురించి సిద్ధాంతాలు, వాద సంవాదాలు ఎన్నో ఉన్నాయి. కానీ, సహజంగానే తెలంగాణ జన జీవితంలో ప్రజాస్వామికత, స్త్రీ పురుష సమానత్వం అడుగడుగునా కనిపిస్తుంది. గడ్డం సతీష్ తండ్రి రామస్వామి, తల్లి అజ్జిరవ్వనే తీసుకుంటే%-% రామస్వామి పొద్దున ఎగిలివారంగనే (అంటే ఉదయం నాలుగున్నర ఐదు గంటలకు) లేసి పొయ్యి అంటివెడ్తడు. కిరసనాయిల్, ఇంకా ఇతర చెత్తా చెదారం లేకుండనే పొయ్య అంటివెట్టుట్ల అతనికి అతనే సాటి. పొయ్యి అంటివెట్టి ఇంటిల్లి పాదికి ఆ పొయ్యి మీద చాయ వెడ్తడు. ఆ తర్వాత అజ్జిరవ్వ లేసి బాసన్లు తోమి పొయ్యి అల్కి, ఇంటిముంగట వాకిలు ఊడుస్తది. అప్పుడు రామస్వామి బోరింగ్ కాన్నుంచి బిందెల నీళ్లు తెచ్చి వాకిట్ల సల్లుతడు. రామస్వామి నీళ్లు జల్లితే అజ్జిరవ్వ ముగ్గులేస్తది. అజ్జిరవ్వ బట్టలుతికితే రామస్వామి ఆరేస్తడు. ఏడెనిమిది గంటలకల్ల ఇంత వండి బిడ్డకు బడికి సద్దిగట్టి, మిగిలింది గిన్నెల వెట్టుకొని, నెత్తిమీద గంప ఎత్తుకొని బాయికాడికి బయల్దేరుతరు. ముంగట రామస్వామి, ఎనుక అజ్జిరవ్వ. రామస్వామి వాడ్కకల్లు ఇంత తాగి సొలుగుకుంట వచ్చినా అజ్జిరవ్వ పరాష్కం ఆడుకుంటనే మొట్టీలు మొత్తినా, రామస్వామి నవ్వుకుంటనే, "ఇగ సాల్ తియ్యే.. ఎగసెక్కాలు. నేను కొంచెం సొల్గిన కనీ.. కిందవడి ఇజ్జిత్ కచ్రా చేసుకొని ఎచ్చిర్కం కాలె తియ్యే" అని చెప్పుకుంటడు. ఎన్ని కష్టాలొచ్చినా కలిసి మాట్లాడుకొని ఎల్లదీసుకునే ఉపాయం జేస్తరు. ఆలు మొగలుగా స్త్రీ పురుషుల సహజీవనం ఎంత ప్రజాస్వామికంగా ఉంటదో తెలంగాణ జన జీవితమే తార్కానం. ఈ ప్రజాస్వామిక జీవనం యాంత్రిక మధ్యతరగతి నగర జీవితాల్లో చూడటం సాధ్యం కాదు. పిల్లలను నాలుగైదేండ్ల నుంచే ప్రత్యేక పడకగదుల్లో బంధించే నవనాగరిక జీవనంలో అమ్మానాన్నల అనురాగ స్పర్శ వారికి అందుతున్నదా? నిజానికి ఇవ్వాళ పిల్లల్లో ఉన్న మానసిక వికారాలకు పునాది ఇక్కడనే ఉన్నదా? ఈ మధ్యన బంధువు పురుడు పోసుకుంటే%-% పరామర్శ కోసం ఓ హాస్పిటల్‌కు పోయిన. పుట్టిన ఒక రోజు పసికందు ఏడుస్తుంటే, ఆపరేషన్ తర్వాత ఇంకా కదల్లేని స్థితిలో ఉన్న తల్లి దగ్గర పడుకోబెడితేనే పాపకు తల్లి స్పర్శ అందుతుందనీ, అప్పుడే పాప ఏడుపు మానుతుందని నర్సులు చెప్పటం విని కదిలిపోయాను. తల్లి స్పర్శ లేకుండా చేయటమే నాగరికత అయితే, అది అనవసరం. ఈ నేపథ్యంలో గడ్డం సతీష్ రాసిన 'బాపు' తెలంగాణ తల్లి స్పర్శ.

# రైతు లాభంతో కార్పొరేట్లకు నష్టమా



శివరాజ్ సింగ్ చౌహాన్ కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రిగా సంవత్సర కాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంలో 'బిజినెస్ స్టాండర్డ్' అనే ఒక ఆంగ్ల వాణిజ్య పత్రిక ఆయనను ఇంటర్వ్యూ చేసింది. గతంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలం పని చేసి, వ్యవసాయ రంగం పట్ల విశేష శ్రద్ధ చూపిన వాడిగా, కేంద్రంలో ఆయన హయాంలో రైతాంగానికి మంచి జరుగుతుందని మనం ఆశించడం సహజం. కాగా, ఆయన ఇచ్చిన ఈ ఇంటర్వ్యూను పరిశీలిస్తే ఆయన పని చేస్తూన్న చట్రంలో రైతాంగానికి ఆయనైనా ఎవరైనా పెద్దగా ఒరగ పెట్టగలగింది ఏమీ లేదని అర్థం అవుతుంది. మొదటగా అసలు దేశంలో రైతాంగానికి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు కావల్సింది ఏమిటి? అనేది ప్రశ్న. దీనికి రెండు జవాబులు ఉన్నాయి: ఒకటి వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం ద్వారా రైతు ఆదాయాన్ని పెంచడం. రెండవది%-% వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరను హామీ చేయడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం. ?అనేక దశాబ్దాల తర్వాత వెనక్కి తిరిగి చూసుకుంటే, హరిత విప్లవం అనంతరం దేశంలో వ్యవసాయ ఉత్పత్తి భారీగా పెరిగినప్పటికీ, వ్యవసాయదారుల స్థితిగతులు మాత్రం రాను రాను దిగజారిపోతున్నాయి. 1970-2015ల మధ్య 45ఏళ్ళ కాలంలో గోధుమలకు కనీస మద్దతు ధర కేవలం 19 రెట్లు మాత్రమే పెరిగింది. కాగా, అదే కాలంలో ప్రభుత్వ ఉద్యోగుల ఆదాయాలు 120 రెట్లు, కళాశాల ఉపాధ్యాయుల వేతనాలు 150 రెట్లు, పాఠశాల ఉపాధ్యాయుల ఆదాయాలు 280 రెట్లు పెరిగాయి! అంటే ఇక్కడ, ఉత్పత్తిని పెంచుతూ పోయినా రైతాంగం ఆర్థిక స్థితి మెరుగుపడదని మనకు అర్థం అవుతుంది. ఇందుకే స్వయంగా శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యవసాయరంగ 'అనుకూల' పాలనా కాలంలో కూడా మధ్యప్రదేశ్‌లో రైతాంగ సమస్యలు అపరిష్కృతంగానే ఉండిపోయాయి. వాస్తవానికి శివరాజ్ సింగ్ పాలనా కాలంలో మధ్యప్రదేశ్‌లో వ్యవసాయ రంగం దేశంలో అన్ని రాష్ట్రాల కన్నా అద్భుతమైన ముందడుగు సాధించింది. అక్కడ ఉత్పత్తి విపరీతంగా పెరిగింది. ఉదాహరణకు, ఆ రాష్ట్రంలో 2011%-%12లో 149 లక్షల టన్నులుగా ఉన్న వరి, గోధుమలు, ముతకధాన్యాలు, పప్పుధాన్యాల ఉత్పత్తి, 2021%-%22 నాటికి 349 లక్షల టన్నులకు, అంటే రెట్టింపుకు పెరిగింది. ఇది, ఆ రాష్ట్ర వ్యవసాయ రంగంలో సగటున 9.12 శాతం వార్షిక వృద్ధి రేటుకు సమానం. ఇంతగా ఉత్పత్తి సాధించినప్పటికీ రైతాంగానికి వ్యవసాయం మాత్రం లాభసాటి కాలేదు. పైగా, ఈ రికార్డు స్థాయి పంటల ఉత్పత్తితో మార్కెట్‌లో సరఫరా భారీగా పెరిగి ధరలు పతనమయ్యాయి. రైతులు రికార్డు స్థాయి పంటలను పండించినా, వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు దెబ్బతిన్నా%-% అంటే, పంట ఉత్పత్తి పెరిగినా, పడిపోయినా%-% అంతిమ ఫలితం మాత్రం రైతు నష్టపోవడమే అన్నది మధ్యప్రదేశ్ రైతాంగానికి అర్థమయింది. అందుకే 2017లో మధ్యప్రదేశ్‌లోని మాందసూర్‌లో రైతాంగం ఆందోళనలకు దిగింది. గిట్టుబాటు ధరల కోసం, వర్షాభావం వల్ల జరిగిన పంట నష్టానికి పరిహారం కోసం ఉద్యమిస్తోన్న రైతాంగంపై కాల్పులు జరిగాయి, ఆరుగురు రైతులు చనిపోయారు. ఫలితంగా, వ్యవసాయ ఉత్పత్తిలో ప్రగతి సాధించినప్పటికీ, మధ్యప్రదేశ్‌లో 2018 ఎన్నికలలో శివరాజ్ సింగ్ చౌహాన్ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఓటమి పాలయ్యింది. ఈ సమస్యల నేపథ్యంలోనే దేశ రైతాంగం కూడా మూడు రైతు చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీని చుట్టుముట్టి ఆందోళనకు దిగింది. ప్రధాని నరేంద్ర మోదీ రైతాంగానికి క్షమాపణ చెప్పి ఆ మూడు చట్టాలను ఉపసంహరించుకున్నారు. అలాగే కనీస మద్దతు ధర అంశం పైన కమిటీని కూడా ఏర్పరిచారు. అయితే, అనంతంగా సాగుతోన్న చర్చోపచర్చలు, కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచనల తర్వాత కూడా, నేటికీ, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కావాలనే రైతాంగ డిమాండ్ అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. ఈ విషయంలో ప్రభుత్వ మొండి వైఖరికి కారణం ఏమిటి? ఇంటర్వ్యూలో ఈ అంశంపై శివరాజ్ సింగ్ చౌహాన్ పలుమార్లు జవాబును దాటవేశారు.. వీరు ధరల భారాన్ని భరించలేక తమ యజమానులను అధిక వేతనాల కోసం డిమాండ్ చేస్తారు. అదీ అసలు కథ! అంటే, రైతుకు మద్దతు ధర ఇవ్వటం వల్ల ఉద్యోగులూ, కార్మికులు అధిక వేతనాల కోసం కార్పొరేట్ల మీద ఒత్తిడి తెస్తారు కాబట్టే, కార్పొరేట్లకు ఇబ్బంది కలుగుతుంది కాబట్టే, ప్రభుత్వం మద్దతు ధరలకు సుముఖంగా లేదు! కార్మికులనూ, ఉద్యోగులనూ సాధ్యమైనంత తక్కువ వేతనాలతో పని చేయించుకోవడం కార్పొరేట్ల స్వభావం. లాభాలను పెంచుకోవడం కోసం వారికి ఇది అవసరం. దీని కోసం నగర ప్రాంతాల్లో నిత్యవసరాల ధరలు సాధ్యమైనంత తక్కువ ఉండటం కూడా వారికి అవసరం. ఇందుకోసమే కార్పొరేట్ అనుకూల ప్రభుత్వాలు రైతు ప్రయోజనాలనూ, ఆర్థిక స్థితిగతులనూ పణంగా పెట్టి, వారి ఉత్పత్తులను తక్కువ ధరకు నగరాలకు తరలిస్తున్నాయి. నేడు అమలు జరుగుతున్న సంస్కరణల సారాంశం ఇదే. గ్రామాలను కొట్టి నగరాలకూ పెట్టడమే! నగరాలకు పెట్టడమంటే అంతిమంగా నగర ప్రాంత కార్పొరేట్లకు దోచిపెట్టడమే! ఈ క్రమంలో గత మూడు దశాబ్దాలుగా రైతాంగానికి వ్యవసాయం నష్టదాయకమై, వారి ఆత్మహత్యలు పెరిగిపోయాయి. అలాగే, గిట్టుబాటు ధరలకు చట్టబద్ధతను ఇచ్చేందుకు ప్రభుత్వాల అయిష్టత వెనుక మరో కారణం కూడా ఉంది. అది నగర ప్రాంతాల్లోని కార్పొరేట్లకు అవసరమైన కార్మికులు, ఉద్యోగుల సరఫరా. వ్యవసాయ రంగంలో బతకడం కష్టమైతేనే రైతు వలసకూలీగా మారి నగర బాట పడతాడు. కార్పొరేట్లకు కావల్సింది ఇదే. నగరాలలో మానవవనరుల సరఫరా అధికంగా ఉండాలి. ఉంటేనే ఉపాధి కోసం పోటీ పెరుగుతుంది. పెరిగితేనే ఉద్యోగులకు ఇచ్చే వేతనాలను తగ్గించే అవకాశం కార్పొరేట్లకు కలుగుతుంది. దీని తాలూకు మరొక కొనసాగింపే %-% ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చివేసే ప్రయత్నం. ఈ పథకం వలన గ్రామాల్లో ఉపాధి పెరిగి నగర ప్రాంతాలకు వలసలు తగ్గుతాయి. దీనివల్ల నగర ప్రాంత కార్పొరేట్లకు కార్మికుల సరఫరాను తగ్గిపోతుంది. శివరాజ్ సింగ్ చౌహాన్ వ్యక్తిగతంగా ఎంతటి మానవీయ కోణం కలిగిన వారయినా, రైతాంగానికి మేలు కోరుకునే వారయినా, వాస్తవంలో ఆయన వర్గపరిమితులు, రాజకీయ పరిమితులు దానిని అనుమతించవు. ఇక ఇప్పుడు ఈ ప్రభుత్వాల హయాంలో కనీస మద్దతు ధరకు చట్టబద్ధత అటుంచి, కనీసం అమెరికాతో వాణిజ్య ఒప్పంద చర్చలలో దిగుమతి టారిఫ్‌ల తగ్గింపు పేరుతో భారత వ్యవసాయ రంగం పూర్తిగా బలిపీఠం ఎక్కదని ఆశించడం మాత్రమే మనం చేయగలిగింది!

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శనివారం 28 - 06 - 2025

# ఇలా చేస్తే మీ బ్యాంకు ఖాతాను ఎవ్వరు కూడా హ్యాక్ చేయలేరు!














ఈ రోజుల్లో బ్యాంకింగ్ మోసాలు ఎన్నో జరుగుతున్నాయి. సైబర్ మోసాల కారణంగా బ్యాంకు అకౌంట్‌లను మోసగాళ్లు హ్యాక్ చేసేస్తున్నారు. అందుకే బ్యాంక్ అకౌంట్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి. కొన్ని ట్రిక్స్ పాటించడం వల్ల అకౌంట్‌ను సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఆ ట్రిక్స్ ఏంటో తెలుసుకుందాం.. బలమైన పాస్‌వర్డ్‌లు: రెండు కారకాల ప్రామాణీకరణ బలమైన పాస్‌వర్డ్‌లను ఎంచుకోండి. (పెద్ద-చిన్న అక్షరాలు, సంఖ్యలు, ప్రత్యేక అక్షరాలు). రెండు కారకాల ప్రామాణీకరణను ప్రారంభించండి. %ూూ% తో ఖాతాను సురక్షితంగా ఉంచండి. బలమైన పాస్‌వర్డ్‌లు: రెండు కారకాల ప్రామాణీకరణ బలమైన పాస్‌వర్డ్‌లను ఎంచుకోండి. (పెద్ద-చిన్న అక్షరాలు, సంఖ్యలు, ప్రత్యేక అక్షరాలు). రెండు కారకాల ప్రామాణీకరణను ప్రారంభించండి. తో ఖాతాను సురక్షితంగా ఉంచండి.

క్రమం తప్పకుండా ఖాతా పర్యవేక్షణ: ఖాతా స్టేట్‌మెంట్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. ఆన్‌లైన్/మొబైల్ బ్యాంకింగ్ ద్వారా లావాదేవీలను తనిఖీ చేయండి. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే బ్యాంకుకు నివేదించండి. క్రమం తప్పకుండా ఖాతా పర్యవేక్షణ: ఖాతా స్టేట్‌మెంట్‌లను క్రమం తప్పకుండా తనిఖీ చేయండి. ఆన్‌లైన్/మొబైల్ బ్యాంకింగ్ ద్వారా లావాదేవీలను తనిఖీ చేయండి. అనుమానాస్పద కార్యకలాపాలను వెంటనే బ్యాంకుకు నివేదించండి.

నకిలీ కాల్స్/ఇమెయిల్స్ పట్ల జాగ్రత్త వహించండి: బ్యాంక్ ఎప్పుడూ పాస్‌వర్డ్,ఖాతా సమాచారాన్ని అడగదు. నకిలీ కాల్స్/ఇమెయిల్స్‌ను నివారించండి. అనుమానాస్పద కార్యకలాపాలను బ్యాంకుకు నివేదించండి. నకిలీ కాల్స్/ఇమెయిల్స్ పట్ల జాగ్రత్త వహించండి: బ్యాంక్ ఎప్పుడూ పాస్‌వర్డ్, ఖాతా సమాచారాన్ని అడగదు. నకిలీ కాల్స్/ఇమెయిల్స్‌ను నివారించండి. అనుమానాస్పద కార్యకలాపాలను బ్యాంకుకు నివేదించండి.

మీ మొబైల్/ఈమెయిల్‌ను తాజాగా ఉంచండి: మీ సరైన మొబైల్ నంబర్/ఈమెయిల్‌ను బ్యాంకులో నమోదు చేసుకోండి. మీ నంబర్ మారితే, ఏదైనా అనుమానాస్పద కార్యాచరణ గురించి మీరు అప్రమత్తంగా ఉండేలా వెంటనే దాన్ని అప్‌డేట్ చేయండి. మీ మొబైల్/ఈమెయిల్‌ను తాజాగా ఉంచండి: మీ సరైన మొబైల్ నంబర్/ఈమెయిల్‌ను బ్యాంకులో నమోదు చేసుకోండి. మీ నంబర్ మారితే, ఏదైనా అనుమానాస్పద కార్యాచరణ గురించి మీరు అప్రమత్తంగా ఉండేలా వెంటనే దాన్ని అప్‌డేట్ చేయండి.

సురక్షిత ఇంటర్నెట్ వినియోగం: నెట్ బ్యాంకింగ్ కోసం ప్రైవేట్, సురక్షితమైన ఇంటర్నెట్ కనెక్షన్‌ను ఎంచుకోండి. పబ్లిక్ వై-ఫై (హోటళ్ళు, కేఫ్‌లు)లో బ్యాంకింగ్ చేయకుండా ఉండండి. ఇలా చేయడం వల్ల మీ బ్యాంకు ఖాతాను ఎవ్వరు కూడా హ్యాక్ చేయలేరు. సురక్షిత ఇంటర్నెట్ వినియోగం: నెట్ బ్యాంకింగ్ కోసం ప్రైవేట్, సురక్షితమైన ఇంటర్నెట్ కనెక్షన్‌ను ఎంచుకోండి. పబ్లిక్ వై-ఫై (హోటళ్ళు, కేఫ్‌లు)లో బ్యాంకింగ్ చేయకుండా ఉండండి. ఇలా చేయడం వల్ల మీ బ్యాంకు ఖాతాను ఎవ్వరు కూడా హ్యాక్ చేయలేరు.

# రూ.810 ప్లాన్‌కు ముందు స్టార్‌లింక్ కిట్ కోసం ఎంత డబ్బు చెల్లించాలి?




నివేదికల ప్రకారం, స్టార్‌లింక్ కిట్‌లో 4 ప్రధాన విషయాలు ఉన్నాయి. వీటిలో స్టార్‌లింక్ డిష్, వై-ఫై రౌటర్, పవర్ సప్లై కేబుల్, మౌంటింగ్ ట్రైపాడ్ ఉన్నాయి. స్టార్‌లింక్ డిష్ ఇంటి పైకప్పుపై లేదా స్తంభం పైభాగంలో అమర్చబడి ఉంటుంది. భారతదేశంలో స్టార్‌లింక్ ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలను ప్రారంభించడానికి మార్గం సుగమం అయింది. ఎలోన్ మస్క్ కంపెనీ ప్రభుత్వం నుండి అవసరమైన లైసెన్స్‌ను పొందింది. జియో, భారతీ ఎయిర్‌టెల్ మద్దతు ఇచ్చిన వన్‌వెబ్ ఇప్పటికే ఈ లైసెన్స్‌ను పొందింది. ఇప్పుడు స్పెక్ట్రమ్ కేటాయింపు తర్వాత, దేశంలో ఉపగ్రహ ఇంటర్నెట్‌ను ప్రారంభించడానికి మార్గం సుగమం అవుతుంది. మీరు కూడా మీ ఇంట్లో ఉపగ్రహ ఇంటర్నెట్‌ను ఇన్‌స్టాల్ చేయడం గురించి ఆలోచిస్తున్నట్లయితే స్టార్‌లింక్ కిట్‌లో ఏమి వస్తుందో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఆ టెక్నాలజీ ఏంటి? ఏ ఉపగ్రహ ఇంటర్నెట్‌ను ఇన్‌స్టాల్ చేసిన తర్వాత మాత్రమే మీ ఇంటికి సిగ్నల్స్ వస్తాయి? కంపెనీ నెలకు రూ. 810 ప్లాన్ తీసుకువస్తుందని చెబుతున్నారు. కానీ కిట్ కోసం ఎంత డబ్బు చెల్లించాలి?

**స్టార్‌లింక్ కిట్**

నివేదికల ప్రకారం, స్టార్‌లింక్ కిట్‌లో 4 ప్రధాన విషయాలు ఉన్నాయి. వీటిలో స్టార్‌లింక్ డిష్, వై-ఫై రౌటర్, పవర్ సప్లై కేబుల్, మౌంటింగ్ ట్రైపాడ్ ఉన్నాయి. స్టార్‌లింక్ డిష్ ఇంటి పైకప్పుపై లేదా స్తంభం పైభాగంలో అమర్చబడి ఉంటుంది. ఇది %ఋు% గొడుగు లాగానే ఉంటుంది. ఈ గొడుగుపై అంతరిక్షం నుండి సిగ్నల్స్ ఉన్నాయి. ఇవి కిట్‌తో వచ్చే వై-ఫై రౌటర్‌కు చేరుకుంటాయి. ఆ రౌటర్ ద్వారా మీ ఫోన్, ల్యాప్‌టాప్, టాబ్లెట్‌లో వై-ఫై ఇంటర్నెట్ నడుస్తుంది.

**810 రూపాయల రీఛార్జ్ అంటే ఏమిటి?**

స్టార్‌లింక్ నెలవారీ ప్లాన్ ఎంత నుండి ప్రారంభమవుతుందో ఇంకా అధికారికంగా చెప్పలేదు. స్టార్‌లింక్ భారతదేశంలో తన సేవలను నెలకు రూ. 810 నుండి ప్రారంభించవచ్చని నివేదిక తెలిపింది. అయితే ఇన్‌స్టాలేషన్ ఖర్చు ఎక్కువగా ఉంటుంది. ఇది సామాన్యుడికి అందుబాటులో ఉండకపోవచ్చు. ఎందుకంటే ఇందులో కిట్ ధర కూడా ఉంటుంది.

**స్టార్‌లింక్ కిట్ ధర ఎంత?**

వివిధ వెబ్‌సైట్‌లలో స్టార్‌లింక్ కిట్ ధరను తనిఖీ చేస్తేలో అందుబాటులో ఉన్న కిట్ ధరను, కెన్యాలో అందుబాటులో ఉన్న స్టార్‌లింక్ కిట్ ధరను పరిశీలిస్తే భారతీయ రూపాయలలో ఈ ధర దాదాపు 30 నుండి 36 వేల రూపాయలు. అంటే స్టార్‌లింక్ కనెక్షన్ పొందడానికి ముందు, మీరు కిట్ పొందడానికి దాదాపు 30 వేల రూపాయల బడ్జెట్‌ను కలిగి ఉండాలి. కంపెనీ ఇన్‌స్టాలేషన్ ఛార్జీలు వసూలు చేయకపోయినా, కిట్ ధర ఇప్పటికీ ఎక్కువగా ఉంటుంది. దీనిని సబ్సిడీ పథకం కింద అందించవచ్చు. అయితే, తుది ధర కోసం అధికారిక సమాచారం కోసం మనం వేచి ఉండాలి.

## కొందరు మాత్రమే ధనవంతులుగా ఎలా మారుతున్నారు..

# మధ్య తరగతి వారు చేస్తున్న పొరపాట్లు ఇవే!



ధనవంతులుగా మారడం అనేది కేవలం అదృష్టం లేదా కృషి మాత్రమే కాదు, ఆర్థిక క్రమశిక్షణ, ఆలోచనా విధానం, పెట్టుబడి వ్యూహాలు వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. ధనవంతులుగా మారినవారు సాధారణంగా కొన్ని ప్రత్యేకమైన అలవాట్లను, ఆలోచనా విధానాలను కలిగి ఉంటారు. కొందరు మాత్రమే సంపదను ఎలా కూడబెడుతున్నరు. మధ్య తరగతి వారు చేస్తున్న పొరపాట్లు ఏమిటి అనే విషయాలను ఇప్పుడు వివరంగా చూద్దాం. డబ్బు సంపాదించే మనస్తత్వం ఉన్నవారు ఆర్థికంగా స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుంటారు. అవి స్వల్పకాలికంగా ఉండవచ్చు, లేదా దీర్ఘకాలికంగా ఉండవచ్చు. ఆ లక్ష్యాలను సాధించడానికి ఒక పక్కా ప్రణాళికను రూపొందించుకొని, దానికి కట్టుబడి ఉంటారు. కేవలం ఒకే ఆదాయ వనరుపై ఆధారపడకుండా, అదనపు ఆదాయ మార్గాలను సృష్టించుకోవడంపై దృష్టి పెడతారు. పక్క వ్యాపారాలు, వివిధ రకాల పెట్టుబడులు వంటి వాటి ద్వారా తమ సంపాదనను పెంచుకుంటారు. అంతేకాదు.. మధ్య తరగతి వారికి డబ్బున్న వారికి ఆలోచన, ఆచరణల్లో ఈ తేడాలుంటాయని నిపుణులు చెప్తున్నారు. పొదుపు, తెలివైన పెట్టుబడులు: సంపాదించిన మొత్తంలో కొంత భాగాన్ని నిరంతరం పొదుపు చేస్తారు. ఈ పొదుపు చేసిన డబ్బును స్టాక్ మార్కెట్, రియల్ ఎస్టేట్, లేదా ఇతర లాభదాయక వ్యాపారాలలో పెట్టుబడిగా పెట్టి తమ సంపదను వృద్ధి చేసుకుంటారు. వీరికి “ఖర్చులు పోగా మిగిలింది పొదుపు” అనే ఆలోచన ఉండదు, “పొదుపు చేయగా మిగిలింది ఖర్చు” అనే సూత్రాన్ని పాటిస్తారు. అప్పులను వ్యూహాత్మకంగా ఉపయోగించడం: వ్యక్తిగత అవసరాల కోసం అప్పులు చేయకుండా, వ్యాపార విస్తరణ లేదా ఆస్తి సంపాదన వంటి రాబడినిచ్చే పనుల కోసం అప్పులను తీసుకుంటారు. అప్పు తీసుకున్న దానికంటే ఎక్కువ రాబడినిచ్చే విధంగా వాటిని వినియోగించుకుంటారు. లెక్కించబడిన రిస్క్‌లు తీసుకోవడం: వ్యాపారంలో, పెట్టుబడులలో రిస్క్ తీసుకోవడానికి వెనుకాడరు. అయితే, అది కేవలం గుడ్డిగా కాకుండా, ప్రణాళికాబద్ధంగా, లెక్కించబడిన రిస్క్‌గా ఉంటుంది. నిరంతర అభ్యాసం, ఆర్థిక పరిజ్ఞానం: ఆర్థిక విషయాలపై నిరంతరం నేర్చుకుంటూ ఉంటారు. మార్కెట్ పోకడలను అర్థం చేసుకుంటారు, ఆర్థిక విశ్లేషణ చేస్తారు. తమ నైపుణ్యాలను, ఆర్థిక జ్ఞానాన్ని ఎప్పటికప్పుడు పెంచుకుంటూ ఉంటారు. ఖర్చులను నియంత్రించుకోవడం: సంపాదించినంత ఖర్చు చేయకుండా, అనవసరమైన ఖర్చులను తగ్గించుకుంటారు. వారికి అవసరమైన వస్తువులను మాత్రమే కొనుగోలు చేస్తారు. ఇది పెట్టుబడులకు ఎక్కువ డబ్బును కేటాయించడానికి సహాయపడుతుంది. మధ్య తరగతి వారు చేసే సాధారణ పొరపాట్లు అనేక మంది మధ్య తరగతి ప్రజలు అదే స్థితిలో ఉండిపోవడానికి కొన్ని సాధారణ పొరపాట్లు కారణం అవుతాయి. నిర్దిష్ట ఆర్థిక ప్రణాళిక లేకపోవడం: చాలా మంది మధ్య తరగతి ప్రజలకు భవిష్యత్తు కోసం స్పష్టమైన ఆర్థిక లక్ష్యాలు, వాటిని చేరుకోవడానికి ఒక ప్రణాళిక ఉండదు. ఎక్కడికి వెళ్లాలో తెలియకపోతే, ఎప్పుడూ అక్కడికే చేరుకోలేరు అన్నట్లు. ఆదాయాన్ని బట్టి ఖర్చులను పెంచుకోవడం: ఆదాయం పెరిగినప్పుడల్లా ఖర్చులను కూడా విపరీతంగా పెంచుకుంటారు. కొత్త జీతం పెరగ్గానే పెద్ద ఇల్లు, కొత్త కారు, ఖరీదైన గాడ్జెట్‌లు కొనడం వంటి “లైఫ్‌స్టైల్ ఇన్ఫ్లేషన్” వల్ల పొదుపు చేయలేకపోతారు. తక్కువ పొదుపు లేదా అత్యవసర నిధి లేకపోవడం: “ఖర్చులు పోగా మిగిలింది పొదుపు” అనే విధానాన్ని అనుసరించడం వల్ల పెద్దగా పొదుపు చేయలేరు. అత్యవసర పరిస్థితుల కోసం (ఉద్యోగం కోల్పోవడం, అనారోగ్యం) కనీసం ఆరు నెలల ఖర్చులకు సరిపడా అత్యవసర నిధిని ఏర్పాటు చేసుకోకపోవడం ఒక పెద్ద లోపం. అనవసరమైన అప్పులు: క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలు వంటి వాటిపై అధిక వడ్డీకి అప్పులు తీసుకుని, వాటిని విలాసవంతమైన లేదా తక్షణ ఆనందం ఇచ్చే ఖర్చుల కోసం వాడతారు. ఇది అప్పుల ఊబిలో కూరుకుపోయేలా చేస్తుంది. పెట్టుబడులపై సరైన అవగాహన లేకపోవడం: పెట్టుబడుల గురించి సరైన జ్ఞానం లేకపోవడం, లేదా నష్టభయం (రిస్క్) తీసుకోవడానికి భయపడటం వల్ల తమ డబ్బును కేవలం పొదుపు ఖాతాలలో లేదా తక్కువ రాబడినిచ్చే పథకాలలో మాత్రమే ఉంచుతారు. ద్రవ్యోల్బణం వల్ల డబ్బు విలువ తగ్గుతున్నా, దాన్ని అధిగమించే రాబడిని పొందలేకపోతారు. సామాజిక పోలిక: ఇతరులు కొన్న వస్తువులను తాము కూడా కొనాలనే సామాజిక ఒత్తిడి, లేదా ప్రదర్శనా వాంఛతో అనవసరమైన, ఖరీదైన ఖర్చులు చేస్తారు. ఒకే ఆదాయ వనరుపై ఆధారపడటం: ఉద్యోగం లేదా ఒకే వ్యాపారంపై ఆధారపడి, అదనపు ఆదాయ మార్గాలను అన్వేషించరు. ఇది ఆర్థికంగా బలహీనపరుస్తుంది. ఆర్థిక విద్యను విస్మరించడం: డబ్బును ఎలా నిర్వహించాలి, పెట్టుబడులు ఎలా పెట్టాలి, పన్నులు ఎలా తగ్గించుకోవాలి వంటి ఆర్థిక విషయాలపై నేర్చుకోవడానికి ఆసక్తి చూపరు. ఈ జ్ఞానం లేకపోవడం వల్ల చాలా పొరపాట్లు చేస్తారు.

## ఇది మామూలు ‘మ్యాటర్’ కాదు..

# ఆ ఈవీ బైక్‌పై అదిరే ఎక్స్చేంజ్ ఆఫర్



దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల డిమాండ్ అమాంతం పెరిగింది. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లోని ప్రజలు ఈవీ స్కూటర్లను వాడేందుకు ముందుకు రావడంతో అమ్మకాలు మరింత పెరిగాయి. అయితే ఇటీవల కాలంలో ఈవీ బైక్‌లను కూడా మార్కెట్లో రిలీజ్ చేస్తున్నారు. ప్రముఖ ఈవీ స్టార్టప్ కంపెనీ మ్యాటర్ తన ఈవీ బైక్ అదిరే ఎక్స్చేంజ్ ఆఫర్‌ను ప్రకటించింది. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భారతీయ ఎలక్ట్రిక్ వాహన స్టార్టప్, మ్యాటర్ తన తొలి ఉత్పత్తి ఏరాపై అద్భుత ప్రయోజనాలను ప్రకటించింది. మ్యాటర్ ఏరా ఈవీ బైక్ 5000, 5000ం అనే రెండు వేరియంట్లలో లభిస్తుంది. వీటి ధర రూ.1.74 లక్షలు, రూ.1.84 లక్షలుగా ఉన్నాయి. ‘మిషన్ ఎక్స్చేంజ్ అంటే స్మోక్ టు క్లీన్ ఫ్యూచర్, ఫ్యూయల్ టు ఛార్జ్’ పథకం కింద కస్టమర్లు తమ ప్రస్తుత పెట్రోల్ 2 వీలర్ లేదా 4 వీలర్‌కు ఎక్స్చేంజ్ విలువను క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా లేదా సందర్శించడం ద్వారా తక్షణమే తనిఖీ చేయవచ్చని ద్విచక్ర వాహన తయారీదారు పేర్కొన్నారు. అదనంగా మ్యాటర్ 5000పై అదనపు ఎక్స్చేంజ్ బోనస్‌తో పాటు రూ.10,000 విలువైన బీమా, రిజిస్ట్రేషన్ ప్రయోజనాలను కూడా అందిస్తోంది. మిషన్ ఎక్స్చేంజ్ పథకంతో ద్వారా భారతదేశంలో పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సాయం చేయడమే లక్ష్యమని మ్యాటర్ వ్యవస్థాపకుడు, సీఈఓ మోహల్ లాల్భాయ్ పేర్కొన్నారు. ఈ సంవత్సరం ప్రారంభంలో కంపెనీ తన ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్కు జీవితకాల బ్యాటరీ వారంటీని ప్రవేశ పెట్టింది. మ్యాటర్ ఏరా ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ సెగ్మెంట్‌కు మాన్యువల్ గేర్‌బాక్స్‌ను పరిచయం చేసింది. ఇందులో ఎకో, సిటీ మరియు స్పోర్ట్ అనే మూడు రైడింగ్ మోడ్లతో యాడ్ చేయబడిన 4-స్పీడ్ ట్రాన్స్మిషన్ ఉంటుంది. ఈ సెటప్ వైవిధ్యమైన రైడ్ కాంబినేషన్లను అనుమతిస్తుంది. సాధారణంగా సాంప్రదాయ ఈవీలు అందించే దానికంటే ఎక్కువ డైనమిక్ అనుభవాన్ని కోరుకునే రైడర్లను ఆకర్షించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఏరా బైక్‌లు లిక్విడ్-కూల్డ్ పవర్ ట్రెయిన్‌తో వస్తాయి. అందువల్ల వేడి పరిస్థితులలో మోటారు మరియు బ్యాటరీ పనితీరును కొనసాగించడానికి అనుమతిస్తుంది. ఏరా 5 కేడబ్ల్యూహెచ్, ఐపీ67-రేటెడ్ బ్యాటరీతో కూడా వస్తుంది. ఇది ఒకే ఛార్జ్ పై 172 కిలోమీటర్ల వరకు మైలేజ్ ఇస్తుంది. ఈ బైక్ 2.8 సెకన్లలోపు 0 నుండి 40 కి.మీ వేగాన్ని అందుకుంటుంది. మ్యాటర్ ఏరాలో నావిగేషన్, మీడియా, కాల్స్, ఓవర్-ది-ఎయిర్ అప్‌డేట్స్‌కు మద్దతు ఇచ్చే ఏడు అంగుళాల టచ్ స్క్రీన్ డ్యాష్ బోర్డ్ ఉంది. ఈ బైక్లో హోరిమ్ ఛార్జింగ్ కోసం 5 ఎంపీ సాకెట్లకు అనుకూలమైన స్టాండర్డ్ ఆర్భోర్డ్ ఛార్జర్ కూడా ఉంది. రియల్ టైమ్ డేటా యాక్సెస్, రిమోట్ లాకింగ్, జియో-ఫెన్సింగ్, మెయిటెనెన్స్ అలెర్ట్స్‌ను అందించే మొబైల్ యాప్ ఈ బైక్ ప్రత్యేకతలుగా ఉన్నాయి.

# వావ్.. ఉద్యోగం పోగొట్టుకున్న తర్వాత కూడా ప్రభుత్వం జీతం చెల్లిస్తుంది!




ప్రపంచంలోని అత్యంత సంతోషకరమైన దేశాలలో ఒకటిగా పరిగణిస్తారు. దీనికి ప్రధాన కారణం దాని సామాజిక భద్రతా వ్యవస్థ. ప్రభుత్వం దాని పౌరుల అవసరాలను పూర్తిగా చూసుకుంటుంది. అది ఆరోగ్యం, విద్య లేదా నిరుద్యోగం కావచ్చు. దీని కారణంగా ప్రజలు మానసిక ఒత్తిడి లేకుండా ముందుకు.. ప్రపంచంలోని అనేక దేశాల విధానాలు వారి పౌరులకు చాలా ప్రయోజనకరంగా ఉన్నాయి. నార్వేలో అలాంటి ఒక ప్రత్యేకమైన వ్యవస్థ అమలు అవుతోంది. ఒక వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతే, అతను ఖాళీగా కూర్చోవలసిన అవసరం లేదు. నార్వే ప్రభుత్వం అటువంటి నిరుద్యోగులకు ఆర్థిక సహాయం అందిస్తుంది. తద్వారా వారు ఎటువంటి ఒత్తిడి లేకుండా వారి తదుపరి ఉద్యోగాన్ని వెతుక్కోవచ్చు.

**ఉద్యోగం పోయినా ఆదాయం వస్తుంది:**

నివేదికల ప్రకారం.. నార్వేజియన్ ప్రభుత్వం తన పౌరులకు ‘నిరుద్యోగ భత్యం’, అంటే నిరుద్యోగ భృతిని అందిస్తుంది. దీని అర్థం ఒక వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతే వారు ప్రతి నెలా ప్రభుత్వం నుండి నిర్ణీత మొత్తంలో డబ్బును అందుకుంటూనే ఉంటారు. ఆ వ్యక్తికి మరొక ఉద్యోగం దొరికే వరకు లేదా ఒక నిర్దిష్ట కాలపరిమితి పూర్తయ్యే వరకు ప్రభుత్వం ఈ సహాయం అందిస్తుంది.

**ఎంత జీతం వస్తుంది?**

ఈ పథకం కింద నిరుద్యోగికి అతని మునుపటి జీతం ఆధారంగా 62.4% వరకు మొత్తం లభిస్తుంది. అంటే, మీరు మీ మునుపటి ఉద్యోగంలో రూ. లక్ష పొందుతూ ఉంటే నిరుద్యోగంలో కూడా మీరు ప్రభుత్వం నుండి దాదాపు రూ. 62,000 పొందవచ్చు. అయితే, దీనికి కొన్ని షరతులు ఉన్నాయి.

**పరిస్థితులు ఏమిటి?**

ఆ వ్యక్తి గత 12 నెలల్లో కనీసం స్థిర ఆదాయాన్ని సంపాదించి ఉండాలి. అతను తన స్వంత ఇష్టానుసారం తన ఉద్యోగాన్ని వదిలి వెళ్ళకూడదు. ఆ వ్యక్తి నిరంతరం కొత్త ఉద్యోగం కోసం వెతుకుతూ ఉండాలి.ఈ ప్రయోజనం ఎంతకాలం అందుబాటులో ఉంటుంది? నార్వే ప్రభుత్వం ఈ ప్రయోజనాన్ని 2 సంవత్సరాల పాటు అందిస్తుంది. కానీ అది ఆ వ్యక్తి ఉద్యోగం కోల్పోయే ముందు ఎంత కాలం, ఎంత ఆదాయం సంపాదించాడనే దానిపై ఆధారపడి ఉంటుంది. అలాగే, నిరుద్యోగ భృతి పొందుతున్న వ్యక్తి కొత్త ఉద్యోగం కోసం నిజంగా ప్రయత్నిస్తున్నారని నిరూపించడానికి ఉద్యోగ కోసం వెతుకున్న ఆధారాలు, ఇంటర్వ్యూల గురించి సమాచారాన్ని కాలానుగుణంగా అందించాల్సి ఉంటుంది.

**నార్వేజియన్ వ్యవస్థ ఎందుకు ప్రత్యేకమైనది?**

నార్వే ప్రపంచంలోని అత్యంత సంతోషకరమైన దేశాలలో ఒకటిగా పరిగణిస్తారు. దీనికి ప్రధాన కారణం దాని సామాజిక భద్రతా వ్యవస్థ. ప్రభుత్వం దాని పౌరుల అవసరాలను పూర్తిగా చూసుకుంటుంది. అది ఆరోగ్యం, విద్య లేదా నిరుద్యోగం కావచ్చు. దీని కారణంగా ప్రజలు మానసిక ఒత్తిడి లేకుండా ముందుకు సాగడానికి ప్రయత్నిస్తారు. అలాగే వ్యవస్థపై వారి నమ్మకం చెక్కుచెదరకుండా ఉంటుంది.

## ఇక పోస్టల్ పిన్‌కోడ్‌కు స్వస్తి..

# భారత పోస్టల్ శాఖ కొత్త అడ్రస్సింగ్ వ్యవస్థ




పోస్టల్ పిన్‌కోడ్‌లో కీలక మార్పులు జరగనుంది. మీరు చివర్లో మీ చిరునామా ఇచ్చినప్పుడు పిన్ కోడ్ వల్ల ఉపయోగం ఏమిటో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? పిన్ కోడ్ అనేది భారతదేశంలోని ఒక ప్రాంతాన్ని లేదా ప్రదేశాన్ని గుర్తించడానికి పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన 6 అంకెల సంఖ్య. ఇది ఏ కొరియర్ వ్యక్తిని మీ చిరునామాకు ఖచ్చితంగా మళ్లించదు. దీన్ని దృష్టిలో ఉంచుకుని, భారత పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఒక కొత్త అడ్రస్సింగ్ సిస్టమ్‌ను విడుదల చేసింది. దీనికి డిజిపిన్ అని పేరు పెట్టారు. దీని ఉద్దేశ్యం దేశంలోని ఏ మూల ఖచ్చితమైన చిరునామాను డిజిటల్ రూపంలో అందించడం. ఈ కొత్త వ్యవస్థ అంటే ఏమిటి? మీరు మీ డిజిపిన్‌ను ఎలా కనుగొనవచ్చో తెలుసుకుందాం.

**డిజిపిన్ అంటే ఏమిటి?**

డిజిపిన్ అనేది ఐఐటీ హైదరాబాద్, ఇస్రో సహకారంతో పోస్టల్ శాఖ అభివృద్ధి చేసిన కొత్త డిజిటల్ అడ్రస్ సిస్టమ్. ఈ వ్యవస్థ ఉద్దేశ్యం భారతదేశంలోని ఏ ప్రదేశానికైనా లేదా ప్రదేశానికైనా ఖచ్చితమైన డిజిటల్ గుర్తింపు లేదా ఐడిని అందించడం. ఇది భారత దేశాన్ని సుమారు 4% గ్రిడ్స్ (ఇండ్లు, కార్యాలయాలు, సంస్థలు మొదలైనవాటి)గా విభజిస్తుంది. ఈ ఐడి 10-అక్షరాల కోడ్ డిజిపిన్ అంటారు. ఈ కోడ్ ఏదైనా ప్రదేశం అక్షాంశం, రేఖాంశంపై ఆధారపడి ఉంటుంది. ఈ వ్యవస్థ సహాయంతో ఏదైనా వీధి లేదా గ్రామం ఖచ్చితమైన చిరునామాను సులభంగా కనుగొనవచ్చు. ఇప్పుడు ఏ కొరియర్ లేదా ఏ వ్యక్తికి మీ చిరునామాను చేరుకోవడంలో ఎటువంటి సమస్య ఉండదు.

**ఇది పిన్‌కోడ్ నుండి భిన్నంగా..**

డిజిపిన్, పిన్‌కోడ్ రెండూ చిరునామాలను గుర్తించడానికి ఉపయోగించినప్పటికీ, వాటి పని విధానం పూర్తిగా భిన్నంగా ఉంటుంది. పిన్‌కోడ్ అనేది చాలా పెద్ద ప్రాంతాన్ని గుర్తించే 6 అంకెల సంఖ్య. డిజిపిన్ అనేది భారతదేశంలోని ఏదైనా ప్రదేశం ఖచ్చితమైన స్థానాన్ని గుర్తించడంలో సహాయపడే డిజిటల్ స్థాన వ్యవస్థ. పిన్‌కోడ్ 6 అంకెలతో కూడినట్లే, డిజిపిన్ అనేది 10 అక్షరాల ప్రత్యేక కోడ్. ఈ వ్యవస్థలో మొత్తం దేశం 4ఐ4 మీటర్ల గ్రిడ్‌గా విభజించారు. దీని తరువాత, ప్రతి భాగానికి 10 అక్షరాల ప్రత్యేక కోడ్ అందిస్తారు. మొత్తంమీద డిజిపిన్ మరింత ఖచ్చితమైన స్థానాన్ని ఇస్తుంది. అయితే పిన్‌కోడ్ ప్రాంతం గురించి సమాచారాన్ని మాత్రమే ఇస్తుంది.

# ‘బిచ్చగాడు 3’ విడుదల ఎప్పుడో చెప్పిన విజయ్ ఆంటోనీ



తమిళ నటుడు విజయ్ ఆంటోనీ ప్రధానపాత్రలో తెరకెక్కిన చిత్రం ‘మార్గన్’ క్రైమ్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ సినిమాకు లియో జాన్ పాల్ దర్శకత్వం వహిస్తుండగా.. విజయ్ ఆంటోనీ ఫిలింస్ కార్పొరేషన్ బ్యానర్‌పై మీరా విజయ్ ఆంటోనీ నిర్మిస్తుంది. ఈ చిత్రం జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమాను తెలుగులో సురేష్ ప్రొడక్షన్ విడుదల చేయబోతుంది. ఈ సందర్భంగా తెలుగు మీడియాతో ముచ్చాటించాడు విజయ్. మంచి కంటెంట్ ఉన్న సినిమాలను తెలుగు ప్రేక్షకులు ఎప్పుడు ఆదరిస్తారని విజయ్ తెలిపాడు. బిచ్చగాడు సినిమా హిట్ అయినట్లుగానే మార్గన్ సినిమా కూడా తెలుగులో మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు విజయ్. అయితే ఈ మీట్‌లో మీడియా అడుగుతూ.. మీ దర్శకత్వంలో సినిమా ఎప్పుడు వస్తుందని అడుగగా.. విజయ్ సమాధానమిస్తూ.. ప్రస్తుతం నేను బిచ్చగాడు 3 సినిమాను తెరకెక్కిస్తున్నాను. 2027లో ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఫస్ట్ రెండు పార్టుల కంటే భిన్నంగా ఈ సినిమా ఉండబోతుందని విజయ్ చెప్పుకోచ్చాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. ఒక సైకో స్విమ్మర్ అమ్మాయిలకు ఒక వింత డ్రగ్‌ను ఇచ్చి హత్య చేస్తుంటాడు. ఈ డ్రగ్ ప్రభావం వల్ల వారి భాదితుల శరీరాలు నల్లగా మారి ప్రాణాలు కోల్పోతాయి. అయితే ఈ కేసును దర్యాప్తు చేసే పోలీస్ అధికారి పాత్రలో విజయ్ ఆంటోనీ కనిపించనున్నారు. దర్యాప్తులో భాగంగా అతను కూడా ఈ డ్రగ్ బారిన పడి, అతని శరీరంలో సగం నల్లగా మారడం ట్రైలర్‌లో హైలైట్‌గా నిలిచింది. ఈ హత్యల వెనుక ఉన్న అసలు కారణం ఏమిటి, హంతకుడిని విజయ్ ఆంటోనీ ఎలా పట్టుకుంటాడనేది సినిమా ప్రధాన కథాంశం.




# కన్నప్ప బుకింగ్స్ మాములుగా లేవుగా.. 24 గంటల్లోనే లక్షకి పైగా..

మంచు విష్ణు కన్నప్ప మరి కొద్ది గంటలలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా కోసం దేశం మొత్తం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంది. ఈ క్రమంలో అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా కొనసాగుతున్నాయి. ప్రేక్షకుల రెస్పాన్స్ చూసి మరోసారి మంచు విష్ణు కృతజ్ఞతలు తెలిపారు. ‘కన్నప్ప’ కోసం ముందస్తు బుకింగ్స్ జోరుగా సాగుతున్నాయి. 24 గంటల్లోనే 1,15,000 టికెట్లు అమ్ముడయ్యాయి, అని ఈ విషయాన్ని ట్విట్టర్‌లో తెలిపారు. ఈ రేంజ్‌లో టికెట్ బుకింగ్స్ జరుగుతుండటంతో ఈ మూవీ తొలిరోజే భారీ ఓపెనింగ్స్ రాబట్టడం ఖాయమని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ రకమైన ప్రీ-రిలీజ్ ప్రేమ తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అని విష్ణు అన్నారు. కన్నప్పకు ఇలాంటి మద్దతు ఇచ్చిన ప్రతి సినీ ప్రేమికుడికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అంటూ మంచు విష్ణు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇక ఈ సినిమాలో మోహన్ బాబు, మోహన్ లాల్, శరత్ కుమార్, ప్రభాస్, అక్షయ్ కుమార్, కాజల్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాను పాన్ ఇండియా భాషల్లో భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నారు. ఇక ‘కన్నప్ప’ సినిమా ఇప్పటికే అమెరికాలో ప్రీమియర్ షోలు జరుపుకుంటుంది, అలాగే ఇండియాలో సాయంత్రం 6 గంటల నుంచి ప్రీమియర్స్ మొదలవుతాయి. ఈ సినిమాను శివ భక్తుడు ‘కన్నప్ప’ జీవిత కథ ఆధారంగా నిర్మించారు. ఈ ప్రాజెక్టుపై మంచు విష్ణు అండ్ టీమ్‌కు చాలా నమ్మకముంది. హిందీ ఫైనల్ కాపీని ఇప్పటికే పలువురు ప్రముఖ సినీ వ్యక్తులు చూసి చిత్రం చాలా బాగుందని తెలియజేశారు. మంచు విష్ణు ఈ చిత్రాన్నితన డ్రీమ్ ప్రాజెక్ట్ గా భావిస్తున్న నేపథ్యంలో మూవీని భారీ బడ్జెట్‌తో, అంతర్జాతీయ స్థాయి నైపుణ్యంతో రూపొందించారు. %ఎఖీశ%, భారీ లొకేషన్స్ ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. బాలీవుడ్ డైరెక్టర్ ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కింది.



# వెండితెరపైకి దశావతారాలు..

## పన్నెండేళ్లలో 7 సినిమాలు.. ఏవి ఎప్పుడంటే?

ప్రముఖ నిర్మాణ సంస్థ హొంబలే ఫిల్మ్స్ తాజాగా క్లీమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి పన్నెండేళ్ల ప్రణాళికతో మహావతార్ సినిమాటిక్ యూనివర్స్ (ఎంసీయూ) అనే ప్రాజెక్ట్ ప్రారంభించింది. ఈ యూనివర్స్‌లో భాగంగా రానున్న తొలి చిత్రం ‘మహావతార్ నరసింహ’. అశ్విన్ కుమార్ దర్శకత్వంలో శిల్పా ధవాన్, కుశల్ దేశాయి, చైతన్య దేశాయి నిర్మించారు. ఈ చిత్రం 3డీ ఫార్మాట్‌లో ఐదు భాషల్లో జూలై 25న రిలీజ్ కానుంది. సామ్ సీఎస్ సంగీతం అందించిన ఈ సినిమా నుంచి ‘రోర్ ఆఫ్ నరసింహ...’ పాటను రిలీజ్ చేశారు. సామ్ సీఎస్, రాకేందు మౌళి సాహిత్యం అందించి, పాడారు. ఈ సందర్భంగా అశ్విన్ కుమార్ మాట్లాడుతూ%-% “ఇది కేవలం సినిమా కాదు... ఆధ్యాత్మిక అనుభూతి” అన్నారు. “ఇప్పుడు మన కథలు వెండితెరపై అలరించబోతున్నాయి. ఇదో అద్భుతమైన సినిమా ప్రయాణం” అని శిల్పా ధవాన్ తెలిపారు. ఇదిలా ఉంటే... ఎంసీయూ దశావతారాలను తెరపైకి తీసుకొస్తుంది. 2025లో నరసింహ, 2027లో పరశురామ, 2029లో రఘునందన్, 2031లో ద్వారకాధీశ్, 2033లో గోకులానంద, 2035లో మహావతార్ కల్కి పార్ట్ 1, 2037లో మహావతార్ కల్కి పార్ట్ 2 ’ చిత్రాలు ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు మేకర్స్ తెలిపారు.

### నేషనల్ క్రష్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..!

# ఇలా చేస్తే రష్మికను కలిసే ఛాన్స్.. చాలా ఈజీ గురూ..



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న వరుస విజయాలతో దూసుకుపోతుంది. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ ముద్దుగుమ్మ తక్కువ సమయంలోనే టాలీవుడ్ లో తోప్ హీరోయిన్ గా మారిపోయింది. చలో సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన రష్మిక తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత గీతగోవిందం సినిమాతో మరో హిట్ ను తన ఖాతాలో వేసుకుంది. ఇలా వరుసగా సినిమాలు చేస్తున్న క్రమంలోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన నటించే అవకాశం అందుకుంది. మహేష్ అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన సరిలేరు నీకెవ్వరూ సినిమాలో హీరోయిన్ గా చేసింది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ అయ్యింది. ఆతర్వాత పుష్ప సినిమాతో పాన్ ఇండియా స్టార్ అయ్యింది. కేవలం తెలుగులోనే కాదు తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసి సక్సెస్ అయ్యింది రష్మిక. ప్రస్తుతం మోస్ట్ వాంటెడ్ బ్యూటీగా మారిపోయింది ఈ చిన్నది. రీసెంట్ గా కుబేర సినిమాతో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.. ఈ నేషనల్ క్రష్. అయితే రష్మికాకు ఉన్న ఫ్యాన్ బేస్ గురించి ప్రేత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రష్మికకు డై హార్ట్ ఫ్యాన్స్ ఉన్నారు. అయితే రష్మికాను కలవాలని చాలా మంది అభిమానులు ఎదురుచూస్తుంటారు. తాజాగా తనకు కలవడానికి ఓ క్రేజీ అఫర్ ఇచ్చింది రష్మిక. నేనే నేరుగా మీ వద్దకు వచ్చి కలుస్తాను అని చెప్తుంది ఈ చిన్నది. తాను వచ్చి కలవాలంటే తాను చెప్పిన పని చేయాలి అని అంటుంది.

# మురుగన్ పుస్తకంతో దర్శనమిచ్చిన ఎన్టీఆర్.. ఆ సినిమా కోసమేనా.!




యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రశాంత్ నీల్‌తో డ్రాగన్ (వర్కింగ్ టైటిల్) అనే ప్రాజెక్ట్ చేస్తున్న తారక్ బాలీవుడ్ నుంచి వార్ 2 ని విడుదలకు సిద్ధం చేశాడు. ఈ చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్ కోసం ముంబై నుంచి హైదరాబాద్‌కు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే తాజాగా ఎన్టీఆర్ ఎయిర్‌పోర్ట్ నుంచి వెళుతుండగా.. ఆయన చేతిలో ఉన్న ఒక పుస్తకం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఎయిర్‌పోర్ట్ నుంచి తారక్ వెళుతుంటే అతడి చేతిలో ఆనంద్ బాలసుబ్రహ్మణ్యం రచించిన “మురుగ: ది లార్డ్ ఆఫ్ వార్, ది గాడ్ ఆఫ్ విస్డమ్ (%వీబతీబన్తు: ఎష్ట్రవ వాశీతీస శీట ఔతీ, ఎష్ట్రవ +శీస శీట ఔఅంసశీఎ%) అనే పుస్తకం కనిపించింది. తారక్ తన తదుపరి చిత్రం త్రివిక్రమ్‌తో చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో రానుండగా.. మురుగన్ కథతో రాబోతుంది. దీంతో ఈ సుబ్రహ్మణ్యుడి గురించి తెలుసుకుంటున్నాడు తారక్. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332